Toppersnotes®
Unleash the topper in you

APPSC

Group - I

Andhra Pradesh Public Service Commission

Volume - 10

పాలన, నీతి & సమగ్రత & ఆప్టిట్యూడ్ (Governance, Ethics & Integrity & Aptitude)

SIERRA INNOVATIONS

సూచిక

S.N.	Content	P.N.
పాలన, నీతి & సమగ్రత & ఆప్టిట్యూడ్ (Governance, Ethics & Integrity & Aptitude)		
1.	ప్రభుత్వ పరిపాలన నిర్వహణ అర్థం, స్వభావం మరియు పరిధి	1
2.	అభివృద్ధి కోసం ప్రభుత్వ విధానాల	20
3.	అభివృద్ధి ప్రక్రియ	56
4.	చట్టబద్ధ నియంత్రణ, పాక్షిక - న్యాయ సంస్థలు	73
5.	సుపరిపాలన	99
	మెయిన్స్ గత ప్రశ్నలు – జవాబులు	
ఎథిక్స్ (నైతిక ప్రవర్తన, పరిపూర్ణత, శ్రద్ధాసక్తులు)		
6.	నైతికత (ETHICS)	125
7.	ఒక వ్యక్తికి ఉండవల్సిన మౌలిక గుణాలు.	133
8.	పౌర సేవల (సివిల్ సర్వీస్) అధికారుల వైఖరిమరియు పునాది విలువలు	141
9.	వైఖరి (లేదా) దృక్పథం (Attitude)	161
10.	సిటిజన్ ఛార్టర్ (పౌర సమాచార అధికార పత్రం)	165
11.	భావోద్వేగ మేధస్సు (EMOTIONAL INTELLIGENCE)	172
12.	పరిపాలనలో సత్యవర్తనం లేదా ఋజువర్తనం (PROBITY IN GOVERNANCE)	179
13.	లంచగొండితనం లేదా అవినీతి (Corruption)	183
14.	అవినీతికి పోరాటానికి సంస్థాగత నమూనా	198
15.	సమాచార హక్కు చట్టం .	207
	గత మెయిన్స్ ప్రశ్నలు - జవాబులు	

1 CHAPTER ప్రభుత్వ పరిపాలన నిర్వహణ అర్థం, స్వభావం మరియు పరిధి

1.1. పరిచయం మరియు నిర్వచనాలు

అనాగరిక కాలం నుండి నాగరిక కాలం వరకు, మానవుడు క్రమేనా ఒక సమాజ వ్యవస్థని రూపొందించుకుని, ఒక సంఘజీవిగా నివసిస్తున్నాడు. సంఘజీవిగా ఉన్న మానవుడు ఒక వ్యక్తిగా సమాజంతో విడదీయరాని బంధాన్ని ఏర్పాటు చేసుకుని, తన ఆలోచనా పరిజ్ఞానంతో కొన్ని నిర్ధిష్టమైన చర్యలను చేపట్టడం జరిగింది. ఈ చర్యలు అటు వ్యక్తిగతంగాను ఉండవచ్చు, కొన్ని సమిష్టి సమాజానికి ఉపయోగపడే విధంగానూ ఉండవచ్చు. అయితే సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని, సమాజ సంక్షేమం కోసం చేసే పనులలో సమిష్టి భాద్యత అవసరం ఉంది. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కోసం ఒక క్రమబద్ధీకరించబడిన వ్యవస్థ అవసరం,ఇటువంటి వ్యవస్థకు ఒక నాయకత్వం, ఉద్యోగస్వామ్య లక్షణాలు ఉండాలి మరియు సరైన నిర్వహణ పరిజ్ఞానం ఉండాలి. ఒక వ్యక్తి నుండి మొదలుపెట్టుకుని – వ్యక్తుల సముహంతో ఒక నిర్ధిష్టమైన లక్ష్యాన్ని చేరుకునేలా నిర్వహణ సామర్థ్యం ఉండాలి. దీనినే పరిపాలన అని అంటారు. పాలనాపరమైన ఒత్తిళ్ళు, పౌరుల యొక్క డిమాండ్లు, అభివృద్ధి అసమానతలు, విశాల లక్ష్యాల సాధన మొదలయిన అన్నింటిని సక్రమంగా నిర్వహించడాన్ని పరిపాలన నిర్వహణ అని అంటారు.

ఇది ప్రభుత్వ రంగంలో ఉంటే ప్రభుత్వ పరిపాలన అని అంటారు. అయితే పరిపాలన అనేదానికి విభిన్నమైన నిర్వచనాలు ఉన్నాయి. ప్రస్తుతం రోజురోజుకీ మారుతున్న సంక్లిష్టమైన ప్రపంచంలో ప్రభుత్వ పరిపాలన అనేది కీలకంగా మారింది. ఇటువంటి సంక్లిష్టకర సమాజంలో, ప్రభుత్వ పరిపాలన యొక్క పాత్రకు మరియు స్వభావానికి సంబంధించి – ఒక శాస్త్రీయమైన అధ్యయనం జరగాల్సిన అవసరం ఉంది. సమాజంలో ఉన్న పౌరులకు సేవలను అందించడం మరియు సమాజంలో ఉన్న వివిధ వర్గాల మధ్య అంతర్గత సంబంధాలను క్రమబద్ధీకరించడంలో ప్రభుత్వ పరిపాలన (Public Administration) ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. శాంతి భద్రతలను పరిరక్షించడం, సైనిక కార్యకలాపాలు, సామాజిక సంక్షేమం, సైన్సు అండ్ టెక్నాలజీ పాత్ర వినియోగం మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలలో పేదరికాన్ని నిర్మూలించడం మొదలగు లక్ష్యాలకు అనుగునంగా ఆధునిక పరిపాలన వ్యవస్థలో "ప్రభుత్వ పరిపాలన" కొనసాగాలి. ప్రభుత్వ పరిపాలన గురించి మరొక విధంగా నిర్వచించాలంటే, "ఒక రాజ్య వ్యవస్థ యొక్క భద్రత, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మరియు ఆ రాజ్యంలో నివసించే ప్రజల యొక్క సామాజిక, ఆర్థిక సంక్షేమం ఆ వ్యవస్థను నడిపించే ప్రభావవంతమైన మరియు సమర్థవంతమైన ప్రభుత్వ పరిపాలన మీద ఆధారపడి ఉంటుంది. అని నిర్వచించవచ్చు.

పరిపాలన నిర్వహణ (Administration):

ఈ పదం విస్తారమైన మరియు వైభవోపేతమైనది, ఈ పదానికి ఒక విధేయమైన అర్థం ఉంది, ప్రజల యొక్క సంరక్షణ మరియు ప్రజల పట్ల భాద్యత – వ్యవహారాలను నిర్వహించటం పరిపాలన అనునది ఇ.ఎన్.గ్లాడేన్ (E.N. Gladen) అభిప్రాయం.

పరిపాలన అర్థం (Meaning of Administration):

ఒక విశాలమైన లేదా విస్తారమైన క్షేత్రస్థాయి నిర్వహణకు జరిగు ప్రక్రియను "పరిపాలన" అని అంటారు. అయితే అది ప్రైవేట్ లేక ప్రభుత్వ రంగంలో ఉండవచ్చు. ఈ రెండురంగాలలోని పరిపాలనలో విభిన్న సారూప్యతలను మనం గమనించవచ్చు. అయితే ప్రభుత్వ పరిపాలన–నిర్వహణ అనే అంశాన్ని అర్థం చేసుకునేముందు, పరిపాలన నిర్వహణ (Administration) గురించి తెలుసుకోవాలి.

నిర్వహణ (Administration) అనే ఆంగ్ల పదం "Ad" మరియు "Ministrare" అనే రెండు లాటిన్ పదాల కలయిక వలన ఆవిర్భవించింది. ఈ పదం యొక్క అర్థం ''సేవ చేయడం'', "ప్రజానీకాన్ని ఆదుకోవడం", "వ్యవహారాలను సమన్వయ పరచడం లేదా నిర్వహించడం వంటి విభిన్న రకాల అర్థాలను సూచిస్తుంది. ప్రభుత్వ పరిపాలన నిర్వహణ అనే పదాన్ని తెలుగులో మనం క్లుప్తంగా "పరిపాలన" గా వ్యవహరిస్తున్నాము. అయితే ఆంగ్లంలో "Public Administration" అనే పదమును తెలుగులో మనం "ప్రభుత్వ పరిపాలన'' గా వ్యవహరిస్తున్నాం. ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని

సాధించడంలో ఒక సంస్థకు చెందిన ఉద్యోగులు సమిష్టి కార్యాచరణతో, పరస్పర సహకారంతో మరియు నిర్వహణా బాధ్యతతో కృషిచేయడాన్ని పరిపాలనగా చెప్పవచ్చు. ఇందులో అందరి విధులను సక్రమంగా నిర్వహించడానికి ప్రణాళికాబద్ధమైన ఒక "నిర్వహణ" అవసరం. ఒక సాధారణ కుటుంబంలో రోజువారీ జరిగే కార్యకలాపాలనుండి, అతి పెద్దదైన ప్రభుత్వ విభాగంలో జరిగే కార్యకలాపాలకు ఈ నిర్వహణ అనేది అత్యంత కీలకమైన అంశం.

"ప్రభుత్వ మరియు ప్రైవేట్, పౌర మరియు సైనిక సంబంధ, పెద్దతరహా మరియు మధ్యతరహా సంస్థల - ఇలా అన్ని రకాల వ్యవహారాలలో వ్యక్తుల సమూహం యొక్క కార్యదీక్షతను పరిపాలన అని అంటారు".

-ఎల్.డి.వైట్.

"ప్రభుత్వ పరిపాలన అనేది వివరణాత్మకమైన మరియు క్రమానుగుణపద్ధతిలో నిర్దేశించబడిన, ఒక క్రియాశీలక చట్టం వంటిది. చట్టం యొక్క ప్రతీ క్రియాత్మక చర్య పరిపాలనను సుచిస్తుంది". **-ఉడ్రో విల్సన్**

"ఒక ఎక్స్‌రే యంత్రం - వైద్య ఆరోగ్య ప్రయోగశాలలో పనిచేస్తున్నా లేక ఒక టంకశాలలో నాణేలు, కరెన్సీ ముద్ర అవుతున్నా, అది ఎలాంటి పని అయినా ప్రభుత్వ పరిపాలన కిందికే వస్తుంది. ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలను మరియు విధులను ప్రజల యొక్క సమిష్టి సహకారంతో ప్రభుత్వ కార్యకాలాపాలను నిర్వహించడం అనేది ప్రభుత్వ పరిపాలనలో ఒక భాగం. ప్రజా ఆరోగ్య పరిరక్షణ మరియు భారీ ప్రాజెక్టుల నిర్మాణం వంటి అత్యంత సాంకేతికమైన మరియు ప్రత్యేకమైన కార్యకలాపాల సమ్మిళితంగా ప్రభుత్వ పాలన ఉంటుంది. అంతేకాకుండా పరిపాలన అనేది, కొన్ని వేల కార్యక్రమాలతో పాటు, కొన్ని లక్షల మంది ఉద్యోగులను నిర్వహించడంలో, మార్గనిర్దేశనం చేయడంలో మరియు పర్యవేక్షించడంలో తలమునకలై ఉంటుంది, అందుకు తగిన విధంగా ప్రభావవంతంగా మరియు క్రమబద్ధంగా అనుకున్న ఫలితాలను సాధించవచ్చు".

-జె.ఏం.పిఫ్ నర్

ఒక వ్యవస్థీకృతమైన సమాజంలో, అంతర్లీనంగా ఇమిడీకృతమైయున్న ఒక హేతుబద్ధమైన మానవ కార్యకలాపాలను పరిపాలన అని అంటారు. ఇది ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు సంబంధించిన ఒక ఉమ్మడి అంశం. ఒకరి వల్ల సాధ్యం కాని పనిని మరొకరి సహకారం తీసుకుని పూర్తిచేయడం వంటి సాధారణ చర్యలకు కుడా పరిపాలన అనే భావన వర్తిస్తుంది. ఒక ఉమ్మడి లక్ష్యాన్ని చేదించడానికి, ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువమంది వ్యక్తులు సమూహంగా ఏర్పడి పరస్పర సహకారంతో కృషి చేసే ప్రయత్నమే పరిపాలన అని చెప్పవచ్చు. అంటే వ్యక్తుల మధ్య పరస్పర సహకారం, ఉమ్మడి లక్ష్యం, ఉద్దేశ్య పూర్వకమైన భావన, సమిష్టి కృషి మొదలగు అంశాలు ఉంటేనే పరిపాలన విజయవంతంగా కొనసాగుతుంది. ఒక లక్ష్యాన్ని పూర్తి చేయడంలో– పరిపాలన అంటే ఏమిటో ఒకసారి చూద్దాం.

జార్జ్ ఇ.బెర్క్లీ (George E.Berkley) అభిప్రాయం ప్రకారం పరిపాలన అంటే,

1. **ప్రజలు:** ప్రజల యొక్క ఉనికి లేకుంటే పరిపాలన అనేదానికి అర్థం లేదు.
2. **చర్య:** పరిపాలనలో ప్రజల భాగస్వామ్యంతో చేసే చర్యలు లేక పనులు.
3. **పరస్పర సహకారం (ఇంటరాక్షన్):** పరిపాలన అంటే, ప్రజలు ఒకరితో ఒకరు సంప్రదింపులు జరిపి అనుకున్న లక్ష్యాలను పూర్తి చేయడం.

ఒక ఉమ్మడి కార్యాచరణ అనేది పరిపాలనలో అతిముఖ్యమైన అంశం. సాధారణ భాషలో చెప్పాలంటే, పరిపాలన అనేది అన్ని రకాల వ్యవస్థీకృత మరియు సంస్థాగత రంగాలు అయినటువంటి పరిశ్రమలు, సంస్థలు, హాస్పిటల్, విశ్వవిద్యాలయం ఇలా వివిధ విభాగాలలో సర్వసాధారణంగా ఉంటుంది. ఇటువంటి విభిన్నతరహా కార్యాలయాలు లేదా సంస్థలు అన్నీ ఒకేరకమైన పరిపాలన విధానాన్ని కలిగి ఉంటాయి (ఉదా: ప్రణాళికలు రూపొందించడం, క్రమబద్దీకరించడం, సమన్వయ పరచడం...)

1.2. ప్రభుత్వ పరిపాలన అర్థం

ప్రభుత్వ పరిపాలన యొక్క భావనను అర్థం చేసుకోవాలంటే ముందుగా ''ప్రజలు(పబ్లిక్)'' అనే విశేషణానికి అర్థాన్ని తెలుసుకోవాలి. ఇక్కడ ప్రజలు అనే పదాన్ని సాధారణంగా వివిధ సంధర్భాలలో వివిధ అర్థాలలో ఉపయోగిస్తాము. కానీ ఇక్కడ ప్రజలు (Public) అంటే "ప్రభుత్వ సంబంధిత (Governmental)" అనే భావన వస్తుంది. ప్రభుత్వ సంబంధిత పరిపాలన అనే అంశాన్ని సులభంగా వివరించాలంటే "రాజకీయ సంబంధిత వ్యవస్థ లేదా రాజ్యాంగబద్ధ వ్యవస్థలో నిర్వహించబడే కార్యకలాపాలు" అని చెప్పవచ్చు . ప్రభుత్వ సంబంధిత పరిపాలన అనేది ముఖ్యంగా ప్రభుత్వ యంత్రాంగం మీద కేంద్రీకృతమై ఉంటుంది. నికోలస్ హెన్రీ ప్రకారం "ప్రభుత్వ యంత్రాంగం యొక్క అధ్యయనం మరియు అభ్యాసాన్ని

ప్రభుత్వ పరిపాలన అని అంటారు".

సైమన్, స్మిత్ బర్గ్ & థామ్సన్ ప్రకారం "ఒక ప్రభుత్వం యొక్క ఉమ్మడి లక్ష్యాలను సాధించడానికి, ఉద్యోగ బృందం లేక ఒక సమూహం యొక్క కార్యకలాపాలను సూచించేదే ప్రభుత్వ పరిపాలన." ఆ ఉమ్మడి లక్ష్యాలు సైనిక నిర్వహణ, సరిహద్దుల రక్షణ, శాంతి భద్రతలు కాపాడటం, నిర్బంధ ఉచిత రక్షణ, సమాచార వ్యవస్థ, ప్రజా ఆరోగ్యం, విద్య మొదలైనవి.

ప్రభుత్వ వ్యవహారాలను నిర్వహించడంలో, ప్రభుత్వ పరిపాలన ముఖ్యంగా దృష్టిని కేంద్రీకరించవలసిన అంశాలు –

i. ప్రణాళిక (Planning)

ii. నిర్వహణ (Organising)

iii. దిశా నిర్దేశం (Directing)

iv. సమన్వయం (Co-Ordinating)

v. ప్రభుత్వ కార్యకలాపాలను నియంత్రించడం (Controlling Governmental Operations)

1.3. ప్రభుత్వ పరిపాలన నిర్వచనాలు

E.N. గ్లాడెన్ "ప్రభుత్వ పరిపాలన రంగంలో ప్రభుత్వ పరిపాలనగురించి సరైన నిర్వచనాలను రూపొందించడానికే ఎక్కువ చర్చలు కొనసాగాయి" అని తన అభిప్రాయాన్ని తెలియచేసాడు. కొన్ని దశాబ్దాలుగా విద్యార్థులు మరియు ప్రొఫెసర్లు ప్రభుత్వ పరిపాలన మీద అధ్యయనాలు, పరిశోధనలు జరుపుతున్నప్పటికీ – ఏకాభిప్రాయంగా ఆమోదించిన ఒక నిర్వచనం అంటూ ఏది లేకపోవడం, నిజంగా ఒక విధమైన నిర్వచన సంబంధ సంక్షోభాన్ని సూచిస్తుంది. ఎంతో మంది మేధావులు మరియు విద్యార్థులు విభిన్న రకాల నిర్వచనాలను ఇచ్చారు. ఏది ప్రభుత్వ పాలన ఏది ప్రభుత్వ పాలన కాదు అనే విషయంలో మేధావులలో ఏకాభిప్రాయం లేదు. సాంప్రదాయ మేధావులు సంకుచితమైన మరియు పరిమితమైన నిర్వచనాలను ఇస్తే , ఆధునిక మేధావులు విస్తృతమైన నిర్వచనాలను రూపొందించారు.ప్రభుత్వ పరిపాలన అంటే, తత్సంభందిత శాస్త్రవేత్తలకు ఏవిధమైన అభిప్రాయాలుండేవో వారి నిర్వచనాలను ఒకసారి పరిశీలిద్దాం.

1.3.1. సాంప్రదాయ నిర్వచనాలు

- ప్రభుత్వ పరిపాలన అనేది వివరణాత్మకమైన మరియు క్రమానుగుణ పద్ధతిలో నిర్దేశించబడిన ఒక క్రియాశీలక చట్టం వంటిది. చట్టం యొక్క ప్రతీ క్రియాత్మక చర్య పరిపాలనను సుచిస్తుంది. –ఉడ్రో విల్సన్
- ప్రభుత్వ పరిపాలన అనేది వివిధ ప్రయోజనాలను కల్పించే కార్యక్రమాలను నిర్వహించడం లేదా ప్రభుత్వ విధానాలను అమలు పరచడం.

  –ఎల్.డి.వైట్
- జాతీయ, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలలో, కార్యనిర్వాహక శాఖ నిర్వహించే కార్యకలాపాలను సాధారణంగా ప్రభుత్వ పరిపాలన అని అంటారు.

  –హెర్బర్ట్ ఎ.సైమన్
- ప్రభుత్వ పరిపాలన అనేది ప్రభుత్వం యొక్క కార్యాచరణకు సంబంధించినది, అంటే ప్రభుత్వం యొక్క ప్రతిపాదనలు మరియు లక్ష్యాలను ఆచరణలో పెట్టడం. – కొర్సోన్ & హ్యారిస్

పైన ప్రతిపాదించిన అభిప్రాయాలు – సాంప్రదాయ కోణంలో ప్రభుత్వ పరిపాలన పట్ల సంకుచిత దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ దృక్పథం ప్రభుత్వ పరిపాలనను కార్యనిర్వాహక శాఖ కోణంలో చూపిస్తుంది. న్యాయస్థానాలు వ్యాఖ్యానించిన విధంగా మరియు శాసన నిర్వాహక శాఖ చట్టాల ద్వారా రూపొందించిన ప్రభుత్వ విధానాలు మరియు పథకాలను అమలు చేయడంలో ముఖ్యమైన కార్యకలాపాలను, కార్యనిర్వాహక శాఖ నిర్వర్తిస్తుంది. కార్యనిర్వాహక శాఖ యొక్క జోక్యం మరియు పాత్రను న్యాయ వ్యవహారాలలో మరియు కార్యనిర్వాహక శాఖను విస్మరించే విధంగా సాంప్రదాయ నిర్వచనాలు ఉంటాయి. కార్యనిర్వాహక శాఖ యొక్క పరిధి ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహించడమే, కానీ నిర్ణయాలు తీసుకునే అధికారం లేదు.

1.3.2 ఆధునిక నిర్వచనాలు

ఆధునిక రచయితలైన ఎం.ఇ.డిమాక్ (M.E. Dimock), జేమ్స్ ఫెస్లర్ (James Fesler), ఎఫ్.ఎ.నీగ్రో (F.A.Nigro) ప్రభుత్వ పరిపాలన భావనను విస్తృతమైన కోణంలో వివరించారు. వీరి అభిప్రాయాల ప్రకారం ప్రభుత్వ పరిపాలన యొక్క విధులు – ప్రభుత్వ విధానాలను, పథకాలను అమలుచేయడంతో పాటు, వాటిని రూపొందించే అధికారం ఉంటుంది. ఈ క్రింద పొందుపరిచిన నిర్వచనాలు ప్రభుత్వ పరిపాలన పట్ల విస్తృతమైన ఆధునిక దృక్పథాన్ని కలిగి ఉంటాయి.

- ప్రభుత్వ పరిపాలన అనేది, చట్టం మరియు విధానాలచే అమలు చేయబడే వ్యవస్థపై విస్తృత అధ్యయనం చేసే మరియు నిర్వహించే

విభాగం. –

ఎం.ఇ.డిమాక్ మరియు జి.ఒ.డిమాక్

- ప్రభుత్వ పరిపాలన అనేది, విధానాలను అమలుచేయడంతో పాటు, రూపకల్పన చేసేది. **–జేమ్స్ ఫెస్లర్**
- ప్రభుత్వ పరిపాలన గురించి ఎఫ్.ఎ.నీగ్రో మరియు ఎల్.జి.నీగ్రోలు విస్తృతమైన నిర్వచనాన్ని ఇచ్చారు. వారి అభిప్రాయం ప్రకారం ప్రభుత్వ పరిపాలన –
- ప్రభుత్వ నిర్మాణంలో వివిధ వర్గాల సహకారం మరియు కృషి.
- కార్య నిర్వాహక, శాసన నిర్వాహక, న్యాయనిర్వాహక శాఖలన్నింటి పరిధిలో ఉండడంతో పాటు, అన్ని శాఖల మధ్య అంతర్గత సంబంధాలు ఉండడం.
- రాజకీయ వ్యవస్థలో భాగంగా ప్రభుత్వ పథకాలను, విధానాలను రూపొందించడంలో కీలక పాత్రను పోషించడం.
- ప్రైవేట్ కార్యకలాపాలతో పోల్చుకుంటే అన్ని విధానాలలో వ్యత్యాసాన్ని కలిగి ఉండడం.
- ప్రభుత్వ పరిపాలన అనేది ప్రైవేట్ వ్యక్తులతో మరియు సమూహాలతో కూడా సత్సంబంధాలను పెంచుకుని, వారి సహకారంతో సమాజానికి సేవలను అందిస్తుంది.
- శాఫ్రిట్జ్ అండ్ రుస్సెల్ (Shafritz & Russell) అన్ని నిర్వచనాలను కలిపి నాలుగు వర్గాలుగా విభజించారు. అవి రాజనీతి, శాసన, వృత్తిపర మరియు నిర్వహణ.

ప్రభుత్వ పరిపాలన నిర్వచనం రాజనీతి పరంగా (Political):

- ప్రభుత్వం ఏం చేస్తుంది అనే విషయాన్ని తెలిపేదే ప్రభుత్వ పరిపాలన.
- ప్రభుత్వ పరిపాలన – ప్రత్యక్ష మరియు పరోక్ష కార్యాచరణ: ప్రత్యక్ష కార్యాచరణ అంటే ప్రభుత్వం నేరుగా ప్రజలకు విద్యావైద్యం మరియు ఇతరత్రా సేవలను అందించడం. పరోక్ష కార్యాచరణ అంటే ప్రభుత్వం ప్రైవేట్ కాంట్రాక్టుల ద్వారా రోడ్లు, ప్రాజెక్టుల నిర్మాణం వంటి మౌళిక సదుపాయాలను కల్పించడం.
- ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో ఒక దశ ప్రభుత్వ పరిపాలనది విధానాల రూపకల్పనలో కీలక నిర్ణయాలు తీసుకోవడం, సమర్ధవంతంగా అమలు చేయడం.
- ప్రజా సంక్షేమాన్ని అమలు చేసేది ప్రభుత్వ పరిపాలన.
- ప్రభుత్వ పరిపాలన అనేది ఒక వ్యక్తి యొక్క స్వప్రయోజనాల కోసం కాదు, ఒక సమూహం యొక్క సమిష్ఠి ప్రయోజనాల కోసం.

ప్రభుత్వ పరిపాలన నిర్వచనం శాసనపరంగా (Legal):

- ప్రభుత్వ పరిపాలన ఒక కార్యాచరణ చట్టం: ప్రభుత్వ పరిపాలన అనేది అంతర్లీనంగా ప్రభుత్వ చట్టాలను అమలుచేస్తుంది. సాధారణ చట్టాలలో ఉన్న ప్రతి ఒక్క అనువర్తనం, ప్రభుత్వ పరిపాలన చర్యలను సూచిస్తుంది.
- ప్రభుత్వ పరిపాలన ఒక నియంత్రణ వ్యవస్థ: పౌరులు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో తెలుపుతుంది.
- ప్రభుత్వ పరిపాలన–పాలకుడి ఉదారత, ప్రభుత్వ సేవలు, ప్రజా సంక్షేమ పథకాలను అధికార పక్షం నిర్ణయిస్తుంది.

ప్రభుత్వ పరిపాలన నిర్వచనం – నిర్వహణ పరంగా (Managerial):

- ప్రభుత్వ పరిపాలన అనేది ప్రభుత్వం యొక్క ఒక కార్యనిర్వహణ శాఖ. ప్రభుత్వ సంస్థలు ప్రజా సంక్షేమం కోసం చట్టపరమైన చర్యల ద్వారా విధులను నిర్వర్తిస్తాయి.
- ప్రభుత్వ పరిపాలనలో నిర్వహణ బాధ్యతలు అనేవి ప్రత్యేకమైనవి. ఒక ప్రభుత్వ సంస్థలో భాగంగా, అత్యున్నత స్థాయిలో నిర్ణయించిన మరియు రూపొందించబడిన పథకాల రూపకల్పనలో, మధ్యస్థాయి ప్రభుత్వ అధికారుల నిర్వహణ కీలకమైంది.

ప్రభుత్వ పరిపాలన – నిర్వహణ లక్షణాలు:

1. ప్రభుత్వ పరిపాలన అనేది రాజకీయ వ్యవస్థలో రాజకీయ నాయకత్వ మార్గ నిర్దేశకత్వంలో, రాజకీయేతర ప్రభుత్వ అధికారులచే నిర్వహించబడేది.
2. ప్రభుత్వ పరిపాలన, రాజ్యం యొక్క ఏకస్వామ్యాధిపత్యాన్ని కలిగి ఉంటుంది. రాజ్యంలోని అన్ని విభాగాలలో, సార్వభౌమాధికారంలో, ప్రజా సంక్షేమంలో మరియు చట్టాలలో సమాజంపై సంపూర్ణ అధికారం కలిగి ఉండడంలో కీలక పాత్రను పోషిస్తుంది.
3. అయినప్పటికి ప్రభుత్వ పరిపాలన అనేది, ఎక్కువగా కార్యనిర్వాహక శాఖ పరిధిలో కేంద్రీకృతమై ఉంటుంది. కార్యనిర్వాహక శాఖ ప్రభుత్వం చేపట్టే అన్ని చర్యలకు కేంద్రంగా ఉంటుంది. ఏది ఏమైనప్పటికి ప్రభుత్వం అనేది ఒక పెద్ద వ్యవహార కర్తగా ఉన్నప్పుడు, సహజంగా ప్రభుత్వ పరిపాలన నిర్వహణ అనేది ఒక విస్తారమైన మరియు సంక్లిష్టమైన వ్యవస్థగా రూపొందుతుంది.
4. ప్రభుత్వపర వ్యవహారాలకు సంబంధించి విధానాలను, పథకాలను

అమలు చేయడంలో ప్రభుత్వ పరిపాలన కీలక పాత్రను పోషిస్తుంది, అంతేకాకుండా విధానాలను రూపొందించడంలో కొంతవరకు బాధ్యతను కలిగి ఉంటుంది.

5. ప్రభుత్వ పరిపాలన అనేది, ప్రజలకు అతి చవకగా ఒక మంచి జీవితాన్ని అందించడానికి వివిధ రకాల పథకాలను అమలుచేయడంలో మరియు వివిధ సేవలను అందించడంలో ప్రభుత్వానికి ఒక సాధనం వంటిది.
6. ప్రభుత్వ పరిపాలన అనేది ప్రైవేట్ సంస్థల పాలన నిర్వహణకు విభిన్నంగా ఉంటుంది (ప్రత్యేకించి ప్రజా సంక్షేమం విషయంలో). కానీ కొన్ని విషయాలలో పాలనకు సంబంధించి, ప్రైవేట్ పాలనతో పాక్షిక సాదృశ్యతను కలిగి ఉంటుంది.
7. సామాజిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం, మనో-విజ్ఞాన శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, నిర్వహణ శాస్త్రం వంటి మొదలైన శాస్త్రాలు అన్నీ సిద్ధాంతపరంగా ప్రభుత్వ పాలన శాస్త్రంతో పరస్పరాధారితమైనవి.
8. ప్రభుత్వపరిపాలన అనేది ఒక ఆచరణాత్మకమైన ప్రక్రియ. ఇది సర్వవ్యాప్తంగా ఉన్న రాజకీయపరమైన మరియు రాజ్య వ్యవస్థ కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉంటుంది. సాధారణంగా ప్రభుత్వ పాలన అనేది రాజ్యం మరియు సమాజం యొక్క సమస్యలపై ఎక్కువగా ప్రయోగాత్మక విధిని(Practical) నిర్వహిస్తుంది.
9. ప్రభుత్వ పరిపాలన అనేది ఒక నిరంతరమైన ప్రక్రియ, దీనికి అంతం అనేది ఉండదు. ఒక కార్యక్రమం పూర్తి కాకముందే మరొకటి ప్రారంభం అవుతుంది.

1.4. పరిపాలన, నిర్మాణము మరియు సంస్థ నిర్వహణ

పరిపాలన సంబంధిత నిర్వహణ, నిర్మాణం మరియు నిర్వహణ అనే పదాలను సూక్ష్మంగా పరిశీలిస్తే ఒకే విధంగా అనిపించి నప్పటికీ ఇవి సమానార్థకాలు కావు. పరిపాలన(Administration) అనేది సమున్నతమైన మరియు నిశ్చితమైన వ్యవహారము. పరిపాలన ప్రత్యేకమైన లక్ష్యాలను మరియు విధానాలను కలిగి ఉంటుంది. నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ఒక వ్యవస్థాపూర్వక నిర్మాణము(లేదా) సంస్థ(Organization) ఉపయో- గపడుతుంది. "మొత్తం పరిపాలన అనేది ఒక ఆకృతి, ఒకపరిమాణం కలిగిన సంస్థను కలిగి ఉండడంతో పాటు అన్ని సంస్థలు పరిపాలనకు సంబంధించిన అన్ని ప్రామాణిక కార్యకలాపాలను నిర్వహిస్తాయి" అని జార్జ్ ఇ. బెర్క్లీ నిర్వచించారు. పరిపాలన అనేది ఒక సమున్నతమైన కార్యక్రమం, అయితే నిర్వహణ (Management) అనేది ఒక కార్యనిర్వాహక శాఖకు చెందిన కార్యక్రమం. పరిపాలన విభాగంచే రూపొందించబడిన అన్ని విస్తృత పథకాలను అమలు చేయడంలో నిర్వహణ విభాగం ఉంటుంది. సంస్థ (Organization) అనేది పరిపాలన మరియు నిర్వహణల మధ్య సమన్వయాన్ని కలుగజేయడంలో కీలక పాత్రను పోషిస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే పరిపాలన, సంస్థ మరియు నిర్వహణ విభాగాల మధ్య పరస్పర సంబంధం ఉంటుంది.

1.5. ప్రభుత్వ పరిపాలన స్వభావం

ప్రభుత్వ పరిపాలన స్వభావం గురించి తెలుసుకోవాలంటే, పరిపాలనలో జరిగే కార్యకలాపాలను గురించి తెలుసుకోవాలి. ఈ కార్యకలాపాలకు సంబంధించి రెండు రకాల దృక్పథాలను గురించి విశ్లేషించుకోవాలి. అవి-

i. అభిన్న దృక్పథం (Integral view)
ii. నిర్వహణ దృక్పథం (Managerial view)

1.5.1. అభిన్న దృక్పథం (Integral view)

అభిన్న దృక్పథం ప్రకారం, ప్రభుత్వ పరిపాలన అంటే ప్రభుత్వంలో జరిగే కార్యకలాపాలకు సంబంధించిన పనులను నిర్వర్తించడం. ప్రభుత్వ పథకాలను వాస్తవ రూపంలో తీసుకురావడానికి కావల్సిన శారీరక పరమైన (Manual), వ్రాత సంబంధ (Clerical), సాంకేతిక పరమైన (Technical) విధులను ఆధారంగా చేసుకుని అన్ని రకాల కార్యకలాపాలను నిర్వహించడం అభిన్న దృక్పథం. ఈ రకమైన దృక్పథంలో అన్ని కార్యకలాపాలను నిర్వర్తించే మారుమూల ప్రాంతాన ఉన్న కార్యాలయం నుండి ప్రభుత్వ సచివాలయం వరకు ఉన్న అన్ని కార్యాలయాలలో పనిచేసే అటెండర్ స్థాయి నుండి ఉన్నతస్థాయి ఉద్యోగులందరూ ప్రభుత్వ పరిపాలన పరిధిలోకి వస్తారు.

ఈ దృక్పథాన్ని సమర్థించిన వారిలో ఎల్.డి.వైట్ ముఖ్యులు. ఇతని ప్రకారం "ప్రభుత్వ పథకాలను పూర్తిగా నిర్వహించడంలో మరియు అమలు చేయడంలో ప్రభుత్వ పరిపాలన అన్ని రకాల వ్యవహారాలను లేదా కార్యకలాపాలను కలిగి ఉంటుంది". శాస్త్ర సాంకేతిక రంగం, విద్య, వైద్యం, చట్టం, న్యాయం, ప్రజా సంక్షేమం వంటి ప్రభుత్వానికి చెందిన అన్ని వ్యవస్థలలో జరిగే కార్యకలాపాలు అన్ని ప్రభుత్వ పరిపాలన పరిధిలోకి వస్తాయి. ఈ దృక్పథాన్ని సమర్థించిన వారిలో మరొక ఇద్దరు ప్రముఖులు జే.ఎ.వేగ్ మరియు డిమాక్.

అభిన్నమైన దృక్పథాన్ని అంగీకరించడం వలన, ప్రభుత్వ పరిపాలన యొక్క పరిధి విస్తృతంగా పెరిగింది అని చెప్పవచ్చు. ఎందుకంటే ఇందులో విభిన్నమైన కార్యకలాపాలు ఉండడం. తత్ఫలితంగా ఒక స్పష్టమైన లేదా ప్రత్యేకమైన అధ్యయన శాస్త్రంగా ప్రభుత్వ పరిపాలన శాస్త్రం అభివృద్ధి చెందలేక పోయింది.

1.5.2. నిర్వహణ దృక్పథం (Managerial view)

ఈ దృక్పథం ప్రకారం, ప్రభుత్వ పరిపాలన అనేది కేవలం కార్యనిర్వహణ శాఖకే పరిమితమై పోతుంది. నిర్వహణ కార్యకలాపాలు అన్ని ఉన్నతస్థాయి ప్రభుత్వ అధికారుల చేతిలో ఉంటాయి, అంటే వీరు కేవలం పనులను కింది స్థాయి ఉద్యోగులతో చేయిస్తారు. ఈ దృక్పథం ప్రాథమికంగా నిర్వాహకుల యొక్క POSDCORB నమూనా చర్యలను తెలుపుతుంది. POSDCORB నమూనాలో (i) ప్రణాళిక (Planning), (ii) నిర్వహణ (Organizing), (iii) ఉద్యోగ నియామకం (Staffing), (iv) మార్గనిర్దేశం (Directing), (v) సమన్వయం (Co-ordinating), vi) నివేదిక ఇవ్వడం (Reporting), (vii) బడ్జెట్ రూపొందించడం (Budgeting) వంటి వివిధ అంశాలు ఉంటాయి. అందుకే నిర్వహణ దృక్పథం అనేది మేనేజర్ స్థాయిలో ఉన్న కార్యనిర్వాహక విధులను సూచిస్తుంది. ఇందులో, ప్రభుత్వంలో నిర్వహణ రహిత (Non-Managerial) ఉద్యోగులైన కింది స్థాయి నుండి పనిచేసే ఉద్యోగుల యొక్క కార్యకలాపాలకు ప్రభుత్వ పరిపాలనలో మినహాయింపు ఉంటుంది. కార్యకలాపాలు అన్నీ పైస్థాయి ఉద్యోగుల స్థాయిలో కేంద్రీకృతమై ఉండి, కింది స్థాయి ఉద్యోగులందరిని నియంత్రణ చేస్తూ వారి సహకారంతో విధులను నిర్వర్తించడం ఈ దృక్పథంలో ముఖ్యమైన అంశం. నిర్వహణ దృక్పథం అనేది పనులు సక్రమంగా జరిగాయా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తుంది కానీ స్వయంగా పనులను చేయదు.

నిర్వహణ దృక్పథాన్ని సమర్థించినవారిలో ముఖ్యులు లూథర్ గ్యూలిక్. ఇతని ప్రకారం ప్రభుత్వ పరిపాలన అంటే నిర్ధారించిన లక్ష్యాలను సరైన సమయంలో పూర్తి అయ్యేలా చూడడం. ఈ దృక్పథాన్ని సమర్థించినవారిలో ఇతర ప్రముఖులు హెన్రి ఫాయల్, హెర్బెర్ట్ సైమన్, స్మిత్ బర్గ్ మరియు థామ్సన్. నిర్వహణ దృక్పథం అనేది పరిపాలనలో ఏకత్వాన్ని కల్పిస్తుంది. అన్ని రకాల పరిపాలన సంబంధిత విషయాలకు అనుగుణంగా ఒక ఉమ్మడి నిర్వహణ పద్ధతులను మరియు విధానాలను అందిస్తుంది. ప్రభుత్వ పరిపాలనను నిర్వహణ దృక్పథంతో నిర్వచించినవారు, ఒక వ్యాపార సంస్థ యొక్క విధానాన్ని నమూనాగా తీసుకుని, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పరిపాలన లక్షణాలకు మధ్య గల వ్యత్యాసాన్ని తగ్గించేలా చేశారు. వీరి దృక్పథంలో ప్రభుత్వ పరిపాలన అనేది ఒక పెద్ద వ్యాపార సంస్థతో సమానం, అలాగే వ్యాపార సంస్థలు పాటించే నిర్వహణ సూత్రాలను మరియు విలువలను ప్రభుత్వ పరిపాలన నిర్వహణలో కూడా పాటిస్తారన్నది వీరి అభిప్రాయం.

1.6. ప్రభుత్వ పరిపాలన పరిధి

ప్రభుత్వ పరిపాలన పరిధిని అర్థం చేసుకోవాలంటే రెండు దృగ్విషయాలను మనం పరిగణనలోకి తీసుకోవాలి, ఒకటి ప్రభుత్వ పరిపాలన ఒక అధ్యాయనాంశంగా, రెండవది ఒక కార్యకలాపంగా. ప్రభుత్వ పరిపాలన అనేది అధ్యయన పరంగా మరియు ఆచారాణాత్మక పరంగా ఉంటుంది. ప్రభుత్వ పరిపాలన శాస్త్రం మీద ఒక శతాబ్దానికి పైగా పురోగతి చెందుతున్నప్పటికీ ,ప్రభుత్వ పరిపాలన అర్థం, స్వభావం మరియు పరిధుల గురించి రచయితల మరియు పరిశోధకుల మధ్య ఇప్పటికీ ఏకాభిప్రాయం కుదరలేదు మరియు ఈ అభిప్రాయాలు విభిన్న చర్చలకు మరియు వాదోపవాదాలకు దారితీసాయి. దీనికి గల ప్రధాన కారణం ప్రభుత్వ పరిపాలన యొక్క స్వభావం మరియు లక్షణాలు సాంప్రదాయ వాదులకు విరుద్ధంగా ఉండడమే.

1.6.1. ఒక అధ్యయన శాస్త్రంగా ప్రభుత్వ పరిపాలన పరిధి

ఒక రాజనీతి శాస్త్రం, ఆర్థిక శాస్త్రం మరియు సామాజిక శాస్త్రాన్ని అధ్యయనం చేసినట్లే ప్రభుత్వ పరిపాలన అనేది ఒక అధ్యాయనాంశం. అయితే ఇంతకుముందు ప్రస్తావించిన విధంగా మిగతా అధ్యయన శాస్త్రాలతో పోల్చుకుంటే, ప్రభుత్వ పరిపాలనలో పరిధి గురించి సరైన అవగాహన లేదు. వివిధ రచయితలు విభిన్నమైన అంశాలను మరియు అభిప్రాయాలను వ్యక్తం చేయడం ద్వారా, ఒక అధ్యయన పరంగా ప్రభుత్వ పరిపాలనను విభిన్న కోణాలలో విశ్లేషించాల్సి ఉంటుంది. అందువల్ల ఈ శాస్త్రం పరిధి కూడా విస్తృతమైనది.

హెన్రి ఫయోల్ రచించిన "జనరల్ అండ్ ఇండస్ట్రియల్ మేనేజ్మెంట్ "అనే గ్రంథంలో ప్రభుత్వ పరిపాలనకు సంబంధించి ఐదు క్రియాశీలక

అంశాలను ప్రస్తావించారు. అవి 1) ప్రణాళిక(Planning), 2) నిర్వహణ (Organizing), 3) అధికార చెలాయింపు (Commanding), 4) పరస్పర సహకారం (Coordinating), 5) నియంత్రణ (Controlling).

ఇదేవిధంగా గ్యులిక్ ఏడు రకాల క్రియాశీలక అంశాలను (POSDCORB) ప్రతిపాదించాడు. ఇందులో ఉన్న అంశాలు. i) ప్రణాళిక (Planning), ii) నిర్వహణ(Organizing), iii) ఉద్యోగ నియామకం (Staffing),

iv) మార్గ నిర్దేశం (Directing), v) సమన్వయం (Coordinating), vi) నివేదిక ఇవ్వడం (Reporting), vii) బడ్జెట్ రూపొందించడం (Budgeting).

ఇతని అభిప్రాయం ప్రకారం, ఈ అంశాలు ప్రభుత్వ పరిపాలనలోని వివిధ విభాగాలకు సంబందించినవి. పి.మాక్వీన్ (P. Mac Queen) ప్రభుత్వ పరిపాలన పరిధికి చెందిన అంశాలను కేవలం మూడు విధాలుగా ప్రతిపాదించాడు. అవి మనుషులు (Men), వస్తువులు (Material) మరియు విధానాలు (Methods). విల్లోఫ్బి (Willoughby) రచించిన "Principles of Public Administration" గ్రంథంలో ప్రభుత్వ పరిపాలన పరిధిని ఐదు వర్గాలుగా విభజించాడు.

1. సాధారణ పరిపాలన (General Administration): అంటే పరిపాలనలో మార్గనిర్దేశనం, పర్యవేక్షణ మరియు నియంత్రణ కార్యకలాపాలను ఎవరు నిర్వర్తిస్తున్నారు అనే విషయాన్ని తెలియచేస్తుంది.
2. నిర్వహణ (Organization): పరిపాలన విధులకు సంబంధించి పనిచేసే విధానాలను రూపొందించడం.
3. సిబ్బంది (Personnel): వివిధ రకాల సేవలను అందించడంలో విధులను నిర్వర్తించేవారు.
4. వస్తుసామాగ్రి మరియు సరఫరా (Materials and Supply): పరిపాలన నిర్వహణకు కావల్సిన వస్తువులు చేకూర్చడం.
5. విత్తం (Finance): పరిపాలనకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చడం. ప్రభుత్వ పరిపాలనలో పైన ప్రస్తావించిన అన్ని అంశాలను అమలుచేయడంలో ఇదే కీలక పాత్రను పోషిస్తుంది.

సాంప్రదాయ వాదుల సంకుచిత దృక్పథం:

కొందరు సాంప్రదాయవాద రచయితలు, ప్రభుత్వ పరిపాలన పరిధిని కేవలం ప్రభుత్వం యొక్క కార్యనిర్వహణ శాఖకే పరిమితం చేశారు. వారి అభిప్రాయంలో శాసన నిర్వాహక శాఖ రూపొందించిన వివిధ చట్టాలను అమలుచేయడం వంటి కార్యకలాపాలు కార్యనిర్వాహక శాఖ పరిధిలో ఉంటాయి. ఇందులో శాసన నిర్వహణ శాఖ మరియు న్యాయ శాఖకు సంబంధించి ఎటువంటి విధులను గానీ, ప్రభుత్వ పరిపాలనలో ఉన్న పాత్ర గురించి గాని ప్రస్తావించలేదు. ఎఫ్.ఎం.మార్క్స్ అభిప్రాయం ప్రకారం "ప్రభుత్వ పరిపాలన అనేది ప్రాథమికంగా ఒక సంస్థను, సిబ్బంది వ్యవహారాలను మరియు విధానాలను కలిగి ఉండి, ప్రభుత్వం యొక్క కార్యనిర్వాహక శాఖకు అప్పగించబడిన విధులను పౌర సంబంధిత కార్యకలాపాలను సమర్థవంతంగా మరియు ప్రభావవంతంగా నిర్వర్తించడం".

ఆధునిక వాదుల విస్తృత దృక్పథం:

సాంప్రదాయ వాదులు ప్రభుత్వ పరిపాలనని కేవలం ఒక శాఖకే పరిమితం చేసి పరిధిని తగ్గించే సంకుచిత దృక్పథాన్ని, ఆధునిక వాదులు తీవ్రంగా వ్యతిరేఖించారు. పర్యావసానంగా ఆధునిక వాదులు ప్రభుత్వ పరిపాలనను పూర్తి ప్రభుత్వ చర్యలో భాగంగా గుర్తించారు, అంటే కార్యనిర్వాహక శాఖ, శాసన నిర్వాహక శాఖ మరియు న్యాయ శాఖలన్నింటి కార్యకలాపాలు అన్నీ, ప్రభుత్వ పరిపాలన పరిధిలో ఉంటాయని ప్రతిపాదించారు. ఆధునిక ప్రభుత్వ వ్యవస్థలో పరిపాలన అధికారులు కేవలం పథకాలను అమలుచేయడమే కాకుండా, పథకాలు మరియు విధానాల రూపకల్పనలో భాగస్వామ్యులవుతున్నారు, అంతేకాక కొంతమేరకు న్యాయ వ్యవహారాలలో పాల్గొంటున్నారు. అందువలన న్యాయ శాఖ వ్యాఖ్యానాల ద్వారా మరియు తదనుగుణంగా చేసిన చట్టాలద్వారా రూపొందించిన వివిధ పథకాల స్వభావం మరియు విధి విధానాలు ప్రభుత్వ పరిపాలన వ్యవహారాల యొక్క స్వభావాన్ని మరియు రూపురేఖలను ప్రభావితం చేశాయి. శాసన నిర్వాహక శాఖచే ఉద్దేశ్యించబడిన పథకాలను అమలుచేయడంలో ప్రభుత్వ పరిపాలనపై, శాసన నిర్వాహక శాఖ అధికారాన్ని చెలాయిస్తుంది. రాజ్యాంగానికి విరుద్ధంగా, నిరంకుశమైన మరియు చట్టవ్యతిరేకమైన విధులు నిర్వర్తించే ప్రభుత్వ పరిపాలన నిర్వహణ అధికారులకు కళ్ళెం వేయడానికి న్యాయ వ్యవస్థ అధికారాన్ని కలిగి ఉంటుంది. అంతే కాకుండా న్యాయ వ్యవస్థ ఏ రకమైన ప్రజా సేవలను ఎటువంటి పరిస్థితులలో అందించవచ్చో నిర్దేశిస్తుంది. శాసన వ్యవస్థ మరియు న్యాయ వ్యవస్థ వాతావరణంలో ప్రభుత్వ పరిపాలన వ్యవహారాలు కొనసాగుతాయి. ప్రభుత్వ వ్యవస్థలో భాగంగా ఉన్న మూడు విభాగాలు, ప్రభుత్వ పరిపాలన అధ్యయన శాస్త్రంలో ఒక

కీలక భూమికను కలిగి ఉంటాయని ఎఫ్.ఎ.నిగ్రో మరియు ఎల్.జి.నీగ్రో ఒక స్థిరమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సంకుచిత దృక్పథం ఎక్కువగా ఒకే అంశానికి పరిమితం అయినప్పటికీ, ప్రస్తుత పరిణామంలో అత్యంత వేగమైన గతిశీలత కలిగిన ప్రభుత్వ పరిపాలన, వాస్తవ రూపంలో విస్తృతమైన దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది. అందువలన విస్తృత దృక్పథాన్ని కలిగి ఉన్న ప్రభుత్వ పరిపాలన పరిధి భారతదేశంలో కనిపిస్తుంది.

POSDCORB దృక్పథం:

గ్యులిక్ మరియు ఉర్విక్ సంపాదకత్వంలో వచ్చిన "Papers on the Science Of Administration (1937)" గ్రంథంలో గ్యులిక్ ప్రభుత్వ పరిపాలన పరిధికి సంబంధించి "POSDCORB" ద ృక్పథాన్ని" ప్రతిపాదించాడు. 1930వ సం.లో ప్రభుత్వ పరిపాలనకు చెందిన 7 అంశాలతో కూడిన "POSDCORB" అనే సంక్షిప్త పదాన్ని సృష్టించాడు. ఇందులో ఉన్న అంశాలు.

i) ప్రణాళిక (Planning)

ii) నిర్వహణ లేదా వ్యవస్థీకరణ (Organizing)

iii) ఉద్యోగ నియామకం (Staffing)

iv) మార్గ నిర్దేశం (Directing)

v) సమన్వయం (Coordinating)

vi) నివేదిక ఇవ్వడం (Reporting)

vii) బడ్జెట్ రూపొందించడం (Budgeting)

ప్రభుత్వ పరిపాలన పరిధిని విస్తృతపరచడంలో, ఈ ఏడు క్రియాశీల అంశాలు ముఖ్యమైనవి అన్నది గ్యులిక్ అభిప్రాయం. ప్రభుత్వ పరిపాలన శాస్త్ర అధ్యయనానికి ఎటువంటి సందేహం లేకుండా ఒక ఏకత్వాన్ని, నిశ్చితత్వాన్ని మరియు ఒక నిర్దిష్ట రూపాన్ని ఈ అంశాలు కలుగచేస్తాయి. ఇది ప్రభుత్వ పరిపాలన యొక్క అధ్యయనాన్ని క్రమబద్ధీకరిస్తుంది.

ప్రణాళిక (Planning): ప్రణాళిక అనేది నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కావల్సిన కార్యకలాపాలను గుర్తించడంతో పాటు, ప్రాధాన్యత ఆధారంగా ఒక క్రమపద్ధతిలో పెట్టడం. తద్వారా సంస్థ అనుకున్న ఉద్దేశ్యాలను సమర్థవంతంగా సాధిస్తుంది. మరొక విధంగా చెప్పాలంటే, ప్రణాళిక అనగా ఒక కార్యాచరణ అమలుకు కావల్సిన మానవ వనరులను మరియు వస్తుసామాగ్రిని ముందస్తుగానే అంచనా వేసి, సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను మరియు ఉద్దేశ్యాలను సాధించడం.

నిర్వహణ (Organizing): పరిపాలనకు సంబంధించిన ప్రణాళికను రూపొందించిన తర్వాత, వాటిని అమలుచేయడానికి కావల్సిన కార్యకలాపాలను నిర్వహించడానికి ఒక వ్యవస్థీకృత నిర్మాణం అవసరం. ఇటువంటి వ్యవస్థీకృత నిర్మాణాన్నే సంస్థ అని అంటారు. ఇంతకుముందు ప్రస్తావించిన విధంగా, సాంప్రదాయ రచయితలందరూ వ్యవస్థీకృత నిర్మాణానికి సంబంధించిన కార్యకలాపాలకే అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు.

సిబ్బంది నియామకం (Staffing): ప్రభుత్వ పరిపాలనలో కావల్సిన ఉద్యోగులను నియమించుకోవడం.

మార్గనిర్దేశనం చేయడం (Directing): ప్రభుత్వ పథకాలను అమలుచేయడంలో మరియు ప్రభుత్వ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడంలో ఆజ్ఞలు, ఉత్తర్వుల ద్వారా ఆదేశించడం.

సమన్వయం (Co-Ordination): ప్రభుత్వ పరిపాలన వ్యవస్థలో ఉన్న వివిధ విభాగాల మధ్య మరియు సంస్థల మధ్య సమన్వయాన్ని కల్పించి, పరస్పర అవగాహనతో విధులను ప్రభావవంతంగా పూర్తిచేయడం.

నివేదిక ఇవ్వడం (Reporting): వ్యవస్థలో జరుగుతున్న కార్యకలాపాల గురించి సమగ్ర సమాచారాన్ని నివేదిక రూపంలో, ఉన్నత అధికారులకు నివేదించడం.

బడ్జెట్ వ్యవహారాలు (Budgeting): ప్రభుత్వ నిర్వహణకు కావల్సిన నిధుల కేటాయింపు మరియు నిర్వహణ.

POSDCORB దృక్పథంలో పరిమితులు:

- కేవలం పరిపాలనకు చెందిన సాంకేతిక విషయాలను మాత్రమే ఈ దృక్పథం తెలుపుతుంది. POSDCORB నమూనాలోని విధానాలు సమగ్ర పరిపాలన వ్యవస్థకు గానీ, పాక్షిక వ్యవస్థకు గానీ అనుకూలంగా లేవు. ఈ విధానం ప్రభుత్వంలోని వివిధ శాఖలకు సంబంధించిన విధానాల రూపకల్పనలో POSDCORB నమూనా విఫలం అయ్యిందని చెప్పవచ్చు (ఉదా: పోలీసు, విద్యారంగం, వ్యవసాయ రంగం మొదలైనవి)
- ప్రభుత్వ పరిపాలన అనేది వివిధ విభాగాల – వ్యవహారాల, విధానాల మరియు పథకాల సమాహారం. కానీ POSDCORB నమూనాలోని అంశాలు, విధానాలను రూపొందించడంలో, అమలు చేయడంలో కావల్సిన సూచనలు ఇవ్వడంలో విఫలం అయ్యింది. ఈ కారణంగా POSDCORB నమూనా వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉందని చెప్పవచ్చు.

- ప్రభుత్వ పరిపాలనలో ప్రజల భాగస్వామ్య ప్రస్తావనను POSDCORB నమూనా విస్మరించింది.
- ప్రస్తుత ఆధునిక ప్రభుత్వ పరిపాలన వ్యవస్థకి ఈ నమూనా అసంపూర్ణంగా ఉంది. ప్రభుత్వ విధానాల విశ్లేషణ, సిబ్బంది నిర్వహణ మరియు ఆర్థిక నిర్వహణ వంటి ప్రత్యేకమైన విభాగాలకు ఈ నమూనా అనుకూలంగా లేదు.
- POSDCORB నమూనా ప్రస్తుత ప్రపంచీకరణ, ఆధునిక ప్రభుత్వ పరిపాలన వ్యవహారాలలో వచ్చే సంక్లిష్ట పరిస్థితులను, సవాళ్లను ఎదుర్కోవడంలో కీలక పాత్రను పోషించదు.
- తులనాత్మక ప్రభుత్వ పరిపాలన, పరిపాలన అభివృద్ధి, సంస్థలలో మానవ వనరుల ప్రవర్తన శైలి వల్ల సమస్యలు వంటి వివిధ రకాల నూతన పరిపాలన శాస్త్రాలు పురోగతి చెందుతుండడం వలన పురాతనమైన POSDCORB నమూనా ఈ అధ్యాయనాలకు అనుగుణంగా లేదు.
- ప్రభుత్వ పరిపాలన నిర్వహణలో POSDCORB నమూనా నిర్దేశించిన కార్యకలాపాలే ప్రభుత్వ పాలనా శాస్త్రానికి ఆధారం అని భావించి, చాలా కాలం వరకు ఈ నమూనానే అమలుపరిచారు. ఆధునిక కాలానికి అనుగుణంగా ప్రభుత్వ విధానాలలో అనేక మార్పులు రావడం వలన, ప్రభుత్వ పరిపాలన నిర్వహణలో కూడా మార్పులు సంభవిచ్చాయి. తత్ఫలితంగా గ్యులిక్ ప్రతిపాదించిన POSDCORB నమూనా ఆచరణ సాధ్యం కాదని, అసంపూర్ణమైనదని భావించడం జరిగింది.

సంబంధిత విభాగ విషయకోణంలో (Subject Matter View):

ప్రభుత్వ పరిపాలన అనేది కేవలం నిర్వహణ పరమైన కార్యకలాపాలకే పరిమితం కాలేదు, దీంతో పాటు మిగతా విభాగాలు అయిన పోలీసు, విద్యా, వైద్యం, సైనిక, సాంఘీక సంక్షేమం, వ్యవసాయం వంటి ఇతరత్రా రంగాలకు కూడా విస్తరించి ఉంటుంది. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజలకు గణనీయమైన సేవలు అందించడంలో తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తాయి. అయితే పలు విభాగాలకు చెందిన సంస్థలు అందించే సేవల విధానాలు, ఆమలుపరిచే స్వభావంలో విభిన్నత ఉంటుంది. ఉదాహరణకు ప్రభుత్వ వైద్యరంగంలో పరిపాలన పరంగా అందించే సేవలకు, పోలీసు శాఖలో పరిపాలన పరంగా అందించే సేవలకు అందించే సేవలకు తేడా ఉంటుంది. ప్రతి ప్రభుత్వ విభాగం తన పరిధికి సంబంధించి విభిన్న సమస్యలను మరియు సవాళ్లను ఎదుర్కొంటుంది. అయితే ఉమ్మడి సంస్థలకు, సాధరణంగా ఈ సమస్యల గురించి POSDCORB నమూనా ప్రస్తావించలేదు. ఒక ప్రత్యేక విభాగానికి లేదా శాఖకు సంబంధించిన సంపూర్ణ విషయ పరిజ్ఞానం మరియు అవగాహన ఉంటేనే ఆ విభాగంలో ప్రభుత్వ పరిపాలనను సమర్ధవంతంగా కొనసాగించడానికి ఆస్కారం ఉంటుంది. అందువలన POSDCORB నమూనాతో పాటు ప్రభుత్వ పరిపాలన యొక్క వివిధ విభాగాలను గురించి కూడా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

ఇప్పటివరకు చదివిన POSDCORB నమూనా కోణం మరియు సంబంధిత విభాగ విషయకోణం అనేవి రెండూ ప్రభుత్వ పరిపాలన నిర్వహణకు సంబంధించి పరస్పర పరిపూరకరమైన అంశాలు. ఈ రెండు దృక్పథాలు ప్రభుత్వ పరిపాలన అధ్యయనానికి ఒక క్రమమైన పరిధిని కలిగిస్తాయి.

1.6.2. ప్రభుత్వ పరిపాలన పరిధి విస్తరణ

ఆధునిక ప్రపంచంలో ప్రభుత్వ పరిపాలన పరిధి క్రమ క్రమంగా విస్తరించడంతో పాటు అనేక మార్పులు జరుగుతున్నాయి. ప్రభుత్వం యొక్క ప్రతి ఒక్క విభాగాన్ని మరియు చర్యలను ప్రభావితం చేస్తుంది. ప్రభుత్వ పరిపాలన అనేది కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో, జిల్లాలు, మండలాలు మరియు గ్రామాలు అయిన స్థానిక సంస్థల స్థాయిలో ఉంటుంది. అంటే ప్రభుత్వ కార్యకలాపాలు కేంద్రమా లేక జిల్లాయా అని కాకుండా అంతటా విస్తరించి ఉంటాయి. ప్రభుత్వ పరిపాలన పరిధి అనేది కేవలం అధ్యయన పరంగానే కాకుండా, వివిధ పరిపాలన స్థాయిల ప్రకారం ఒక పరిపాలన వ్యవస్థ, నిర్మాణం, కార్యాచరణ, విధానాలు వంటివి కూడా ఉంటాయి.

1. **పరిపాలన సిద్ధాంతాలు:** అధికార క్రమానుగత శ్రేణి, అధికార ఏకత్వం, ప్రాదేశిక నియంత్రణ, పరస్పర సహకారం, ప్రాతినిధ్యం మరియు తదితర అంశాలు ప్రభుత్వ పరిపాలన శాస్త్రంలో సాంప్రదాయకంగా వస్తున్నాయి. ఈ సిద్ధాంతాలకు సమర్థత (Efficiency), ఆర్థికవ్యవస్థ (Economy), సమానత్వం (Equity) అనేవి మూల స్తంభాలు.
2. **ప్రభుత్వ సిబ్బంది నిర్వహణ:** ప్రభుత్వ పరిపాలనలో, ప్రభుత్వ సిబ్బంది నిర్వహణ కూడా అతి ముఖ్యమైన అంశం. మానవ వనరులను సమకూర్చడం, మానవ వనరుల ప్రణాళిక రూపొందించడం మరియు అధికార క్రమానుగత శ్రేణి వ్యవస్థ రూపకల్పన అనేవి ప్రభుత్వ పరిపాలన వ్యవస్థలో ఒక భాగం. సిబ్బంది నియామక ప్రక్రియ, శిక్షణ ఇవ్వడం, నైతికత ప్రమాణాలు

పెంచడం, క్రమశిక్షణ, పదవీచ్యుతి, ఉద్యోగుల మధ్య సంబంధాలు మరియు ఇతరత్రా అంశాలు ఇందులో భాగం. ప్రభుత్వ పరిపాలన సమర్థత అనేది ప్రభుత్వ సిబ్బంది యొక్క సమర్థత మీద ఆధారపడి ఉంటుంది.

3. **ప్రభుత్వ ఆర్థిక పరిపాలన:** బడ్జెట్ రూపకల్పన, ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేయడంలో నియంత్రణ, ఖాతాల తనిఖీ మరియు నిర్వహణ వంటి విస్తృత అంశాలన్నీ ఆర్థిక పరిపాలన పరిధిలోకి వస్తాయి. ప్రభుత్వ పరిపాలనలో ఆర్థిక పరిపాల అనేది అత్యంత ప్రాధాన్యత గల అంశం ఎందుకంటే నిధుల సమీకరణ లేకుండా ఏ ప్రజా సంక్షేమ కార్యక్రమాన్ని అమలు చేయడానికి అవకాశం ఉండదు.

4. **పరిపాలన జవాబుదారీతనం:** ఆధునిక పరిపాలన వ్యవస్థలో, పరిపాలన అధికారులు అత్యంత విస్తారమైన అధికారాలను నిర్వర్తిస్తున్నారు. అయితే కొన్ని సంధార్భాలలో వారు తమ విధులలో, అధికార దుర్వినియోగానికి మరియు అవినీతి చర్యలకు పాల్పడవచ్చు. ప్రజాస్వామ్యయుత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు, సేవలను కల్పించడంలోను మరియు కార్యకలాపాలలోనూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఇటీవల ప్రవేశపెట్టిన సిటిజన్ ఛార్టర్ అనేది ప్రభుత్వ ఉద్యోగుల జవాబుదారీతనానికి ఒక కొలమానం వంటిది.

5. **తులనాత్మక ప్రభుత్వ పరిపాలన:** ప్రభుత్వ పరిపాలన శాస్త్ర అధ్యయనంలో ఒక ప్రత్యేకమైన మరియు ముఖ్యమైన విభాగంగా "తులనాత్మక ప్రభుత్వ పరిపాలన" (Comparative Public Administration) ప్రాచుర్యం పొందింది. ఇది బహు-జాతీయ మరియు బహు-సంస్కృతుల యొక్క పరిపాలన అధ్యాయనానికి చెందినది. ప్రపంచంలోని విభిన్న రకాల పరిపాలనలకు సంబంధించిన ఉమ్మడి అంశాలను అధ్యయనం చేయడం తులనాత్మక ప్రభుత్వ పరిపాలన యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

6. **పరిపాలన అభివృద్ధి:** ప్రణాళిక మార్పులతో కూడిన అభివృద్ధి ముఖ్యం. అభివృద్ధి చెందుతున్న దేశాలలో అమలుచేయబడుతున్న పథకాలను మరియు ప్రణాళికలను అభివృద్ధిలో పరిపాలన.

1.7. భారత పాలన - చారిత్రక పరిణామం

భారతదేశ పరిపాలన వ్యవస్థ గురించి అధ్యయనం చేయాలంటే, ప్రాచీనకాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు ఉన్న వివిధ వంశాల యొక్క పరిపాలన చరిత్రను అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. ప్రాచీన కాలం నుండి, అంటే మౌర్యుల పరిపాలన కాలం నుండి క్రమక్రమంగా అభివృద్ధి పరచబడిన ప్రభుత్వ పాలనా వ్యవస్థను కలిగిన దేశం భారతదేశం. అయితే మౌర్యుల పాలనా కాలం కంటే ముందు సింధునాగరికత వ్యవస్థ ఉన్నప్పటికి పరిపాలన వ్యవస్థ అప్పుడప్పుడే ఆవిర్భవించి, వికాసం చెందుతున్న దశ కనుక భారతదేశ పరిపాలన వ్యవస్థలో కీలక మలుపుగా మౌర్యుల పరిపాలన గురించి చెప్పుకోవాలి. నాటి ప్రాచీన భారతదేశంలో రాజ్యం యొక్క పరిపాలనా అధికారాలు మొత్తం రాజు దగ్గర కేంద్రీకృతమై ఉండేవి. రాజుకు సహాయంగా ఒక మంత్రి మండలి వ్యవస్థ ఉండేది. అదే విధంగా రాజుకు విధి నిర్వహణలో ఎక్కువ మంది అధికారులు సహాయ సహకారులను అందించేవారు. ఏది ఏమైనప్పటికీ, నాటి పాలనా కాలంలో రాజే తనకు తానను దైవాంశ సంభూతిడిగా చెప్పుకొని పాలనను కొనసాగించేవాడు. రాజే సర్వాధికారి. మౌర్యుల కాలంలో కౌటిల్యుడు రచించిన "అర్థశాస్త్రం"లో తొలిసారిగా రాజ్య వ్యవస్థ గురించి సవివరంగా తెలపడం జరిగింది. మౌర్యుల పరిపాలనా కాలం తర్వాత చెప్పుకోదగిన రాజవంశం గుప్తులది. గుప్తులు తమ పరిపాలనను మౌర్యులనుంచి వారసత్వంగా స్వీకరించి అవసరమైన మార్పులను పరిపాలనలో ప్రవేశపెట్టారు, అంటే కాలానికి అనుగుణంగా మారుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్పులు సంభవించాయి అని చెప్పవచ్చు. కేంద్ర మరియు వివిధ భాగాలు కలిసిన విస్తృతమైన, విశాలమైన రాజ్యవ్యవస్థను వీరు క్రమబద్ధమైన పద్ధతిలో నిర్వహించారు. రాజు దైవాంశ సంభూతుడు అనే భావన వారి కాలం నుండి బలపడింది అని చెప్పవచ్చు. పరిపాలనా యంత్రాంగం యొక్క అన్ని విభాగాలను రాజే నియంత్రించేవాడు. రాజుకు సహాయంగా మంత్రి మండలి కొనసాగినప్పటికీ, రాజుదే తుది నిర్ణయంగా ఉండేది. కేంద్రపాలనంతా కొన్ని శాఖలుగా విభజించి, వాటిని వివిధ అధికారులు నిర్వహించేవారు. ప్రతి ఒక శాఖ కింద ఉద్యోగులు తమ బాధ్యతలను నిర్వర్తించేవారు. పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యం - దేశ, రాష్ట్ర మరియు మండలాలుగా విభజించబడింది.

గ్రామాలలో, పట్టణ ప్రాంతాలలో వివిధ ప్రత్యేక అధికారుల క్రింద పరిపాలన కొనసాగింది. పటిష్ఠవంతమైన పరిపాలనా వ్యవస్థను, నిర్మాణాన్ని గుప్తులు కలిగి ఉండేవారు. మౌర్యుల పరిపాలనా వ్యవస్థకు భిన్నంగా గుప్తుల పాలనా వికేంద్రీకృత పాలనా లక్షణాలని కలిగి ఉండేది. గ్రామ పరిపాలనకు వీరు కొంతవరకు స్వేచ్ఛను కల్పించారు.

గుప్తుల పరిపాలన కాలంలో చేతివృత్తుల వారితో ఏర్పాటు చేయబడిన వివిధ వృత్తి సంఘాలు ప్రాచుర్యాన్ని పొందాయి. ఇది గుప్తుల పరిపాలనలో మరొక ముఖ్య లక్షణం. ఎందుకుంటే ఈ వృత్తి సంఘాలలో ఉన్న సభ్యులు, తమ ప్రాంతాల పరిపాలన నిర్వహణలో ప్రముఖ పాత్రను పోషించేవారు. తద్వారా ఈ ప్రాంతాల నిర్వహణకు సంబంధించి రాజ్యానికి కొంత భారం తగ్గేది. మౌర్యుల పాలన కేంద్రీకృత ఉద్యోగిస్వామ్యగా లక్షణాన్ని కలిగి ఉండేది, ఇందుకు భిన్నంగా వికేంద్రీకరణ ప్రక్రియ గుప్తుల కాలంలో ప్రారంభమైంది అని చెప్పవచ్చు. రాజుకు ప్రజలకు మధ్య భూస్వామ్యవర్గం అనేది నూతనంగా ఆవిర్భవించింది. ఇది గుప్తుల పాలనలో మరొక ముఖ్య అంశం. ఈ వర్గానికి పాలన, రక్షణ మరియు న్యాయపరమైన అధికారాలు ఉండేవి.

1.7.1. కౌటిల్య "అర్థశాస్త్రం"లో పరిపాలన భావనలు

ప్రభుత్వ పరిపాలన శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను గురించి విస్తృతంగా తెలిపే రచనలు, ప్రభుత్వ పాలన పరిణామ క్రమాన్ని విశ్లేషించే రచనలు చాలా తక్కువగానే వెలువడ్డాయి. అయితే ప్రాచీన భారత దేశ చరిత్రను పరిశీలిస్తే, ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన ఒక ముఖ్యమైన గ్రంథాన్ని గురించి మనం చర్చించుకోవాల్సిన అవసరముంది. అదే కౌటిల్యుడు రచించిన "అర్థశాస్త్ర". కౌటిల్యుడు ఈ గ్రంథాన్ని క్రీ.పూ. 321లో రచించాడు. ప్రభుత్వ పరిపాలనలో భాగం అయిన రాజ్య నిర్వహణ గురించి, రాజకీయ ఆర్థిక వ్యవస్థ గురించి, యుద్ధం మరియు శాంతి, గూఢాచార వ్యవస్థ, శాంతి భద్రతలు, రక్షణ మొదలైన వాటి గురించి ఇందులో విస్తృతంగా తెలుపబడినది.

కౌటిల్యుడు రచించిన ఈ భారతీయ రాజనీతి సిద్ధాంతం, వివిధ పరిశోధనల ఫలితంగా 1904లో వెలుగులోకి వచ్చింది. అప్పటివరకూ భారతీయులకు పరిపాలన శాస్త్రానికి మరియు రాజనీతి శాస్త్రానికి చెందిన గ్రంథం ప్రాచీన కాలం నుండి ఉందని వివిధ రాజనీతివేత్తలు మరియు పరిపాలన వేత్తలు తెలుసుకోగలిగారు. వేద భూమిగా వర్ధిల్లిన భారతదేశంలో అనాది నుండి విశ్వశాంతికై పరితపించిన ఎందరో మహానుభావులు, ఈ నేలపై జన్మించి, తమ ప్రతిభాపాటవాలతో భారత జాతికి వన్నె తెచ్చారు. ఆ కోవకు చెందినవారే చాణక్యుడు(ఇతని మరొక పేరు కౌటిల్యుడు లేదా విష్ణుగుప్తుడు). రాజనీతికి సంబంధించిన విషయంలో పాలకులు అత్యంత రహస్యంగా మరియు కుటిలంగా వ్యవహరించటం తప్పనిసరి అని చెపుతూ, అందుకోసం ఏయే మార్గాలను అవలంబించాలో సూచించటం వలన చాణక్యుడికి కౌటిల్యుడు అనే పేరు వచ్చింది. ఆర్థికశాస్త్రం, భౌగోళిక శాస్త్రం, మనో విజ్ఞాన శాస్త్రం వంటి వివిధ శాస్త్రాలలో ఆరితేరిన వాడు కౌటిల్యుడు. విదేశీ పాలన విషంతో సమానమని, దేశమంతా సమైక్యంగా ఉండాలని కలలు గన్న భారతీయ రాజకీయ వేత్త కౌటిల్యుడు. కౌటిల్యుడు ప్రస్తావించిన అనేక అంశాలు రెండువేల సంవత్సరాల తర్వాత కూడా వివిధ దేశాల విదేశాంగ, ఆర్థిక, పరిపాలన విధానాలకు ప్రాతిపదికగా ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన మ్యాకియావెల్లి, అరిస్టాటిల్ వంటి రాజనీతి శాస్త్రజ్ఞులతో పోల్చబడినవాడు కౌటిల్యుడు.

చారిత్రక పరంగా ఒకసారి పరిశీలిస్తే, కౌటిల్యుడు ఉన్న కాలంలో ఏకస్వామ్య పరిపాలన వ్యవస్థ ఉండేది. ప్రాచీన భారతదేశంలోని రాజ్యపాలనను ముఖ్యంగా మౌర్య సామ్రాజ్య పాలనా తత్వాన్ని, స్వరూప స్వభావాలను తెలుసుకోవడానికి ఉపయోగపడే రచనలలో ముఖ్యమైనది కౌటిల్యుని అర్థశాస్త్రం. ఇందులో రాజు రాజ్యానికి అధిపతిగా కీలక పాత్రను పోషించేవాడు. ఆనాటి సామాజిక వ్యవస్థలో రాచరిక పాలనకు మరియు వారసత్వ పాలనకు బలమైన పునాదులు ఉన్నాయి.రాజకీయం మరియు పాలన ఒకదానికొకటి విడదీయరాని వ్యవస్థగా ఉన్న కాలం అది. ఆ రోజుల్లో పరిపాలన వ్యవస్థ, రాజ్య యంత్రాంగం మరియు సైనిక వ్యవహారం మొదలైన ఇతరత్రా కీలక అంశాలన్నీ రాజు చేతిలో ఉండేవి. రాజే ఒక నియంత్రణా వ్యవస్థగా ఉంది నిర్ణయాలు తీసుకునేవాడు, తద్వారా పరిపాలన పనితీరు కూడా ఆ నిర్ణయాలకనుగుణంగా ఉండేది.

ప్రభుత్వ పరిపాలన అనే శాస్త్రాన్ని ముఖ్యంగా మూడు విభాగాలుగా వర్గీకరించి అధ్యయనం చేయవచ్చు. అవి ప్రభుత్వ పరిపాలన నియమాలు, ప్రభుత్వ యంత్రాంగం మరియు ప్రభుత్వ సిబ్బంది. ప్రభుత్వ పరిపాలన శాస్త్రం మరియు అర్థశాస్త్రం మధ్య ఉన్న సంబంధాన్ని గురించి కౌటిల్యుని అర్థశాస్త్రం తెలియజేస్తుంది.

ఆనాటి రాచరిక వ్యవస్థలో చక్రవర్తులే రాజ్యాధినేతలుగా వ్యవహరించేవారు. రాజ్యం యొక్క మొత్తం పరిపాలనా వ్యవస్థ మరియు విధానాలు రాజు ఇష్టం మీదనే నడిచేవి. నాటి పరిపాలన నిర్వహణలో ప్రజలకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని భాగస్వామ్యం ఉండేది కాదు. కొంతమంది రాజులు తమ ఇష్టానుసారం ప్రజాభీష్టానికి

వ్యతిరేకంగా నిరంకుశపాలనతో వ్యవహరించేవారు. మరికొంత మంది రాజులు ప్రజల అవసారాలను తెలుసుకుని పరిపాలనను కొనసాగించి ప్రజారంజకులుగా పేరుతెచ్చుకున్నారు. కౌటిల్యుని అభిప్రాయం ప్రకారం రాజు అనేవాడు ప్రజాభీష్టం మేరకు నడుచుకుని సుపరిపాలనను రాజ్యంలోని ప్రజలందరికీ సమానంగా అందివ్వాలి. తన రాజ్యంలోని ప్రజలు నీతి నియమాలను అనుసరించి, వారి వారి ధర్మాలను అతిక్రమించకుండా రాజు చూసుకోవాలి. ఒకరకంగా చూసుకుంటే ఆనాటి రాజ్య పాలన ప్రస్తుత ప్రభుత్వ పాలన వంటిదేనని గ్రహించాలి. కానీ నేటి ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యయుతంగా నడిచే ప్రభుత్వం ఉందన్న విషయం గమనించాలి. అంతేకాకుండా ప్రజలు తమ పాలకులను ఎన్నుకునే వ్యవస్థ నేటి ప్రభుత్వ పాలనలో భాగం. నేటి ప్రభుత్వ పరిపాలనలో ప్రజల భాగస్వామ్యం ఉంది, కానీ ఆనాటి పాలనలో ప్రజల భాగస్వామ్యం శూన్యం అని చెప్పాలి. అయితే ఆధునిక ప్రభుత్వ పాలనా శాస్త్ర పరిధిలోకి కౌటిల్యుడు ఉద్దేశ్యించిన రాజ్య పాలనను ఇమడ్చడం కొంత కష్టసాధ్యమైన పని. కౌటిల్యుని భావాలు, నియమాలు, సూత్రాలు, సిద్ధాంతాలను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

- రాజ్య వ్యవస్థ స్వరూపం మరియు స్వభావం
- రాజ్యోద్యోగ సిబ్బంది బృంద పాలన
- విత్త పాలన
- న్యాయ పాలన
- గూఢాచార వ్యవస్థ

రాజ్య వవస్థ స్వభావం:

ముందుగానే చెప్పుకున్న విధంగా, కౌటిల్యుని కాలం నాటి రాజ్యం ఏకస్వామ్య స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఏకస్వామ్య రాజ్యమే ఆదర్శవంతమైన రాజ్యం అని కౌటిల్యుని భావం. ఏకస్వామ్య వ్యవస్థకు గల ప్రత్యామ్నాయాలను ఒక సారి పరిశీలిస్తే ద్వైరాజ్యం, వైరాజ్యం మరియు సంఘపాలిత రాజ్యం అని చెప్పవచ్చు. ద్వైరాజ్యం అంటే ఒకే కాలంలో ఇద్దరు రాజ్యాన్ని పరిపాలించడం. న్యాయబద్ధమైన వారసుడిని తప్పించి పరాయి రాజ్యం నుండి వచ్చిన వ్యక్తి పాలించటం వైరాజ్యం. వివిధ సంఘాల ద్వారా పాలించే రాజ్యాలు సంఘపాలిత రాజ్యాలు. అయితే కౌటిల్యుడు వివరించిన పాలనా విధానమంతా ఏకస్వామ్య రాజ్యాన్ని ఉద్దేశించి రాసినదే.

రాజ్యం ప్రధానంగా రెండు విభాగాలుగా వర్గీకరించబడింది, అవి జనపదం మరియు నగరం. అయితే పరిపాలనా సౌలభ్యం కోసం ఈ జనపదాన్ని నాలుగు భాగాలుగా తిరిగి విభజించారు. ఒక్కొక్క విభాగంలోని గ్రామాలు రాజుకు ఆయా గ్రామాలతో ఉండే సంబంధాన్ని ఆధారంగా చేసుకుని నాలుగు రకాలుగా విభజితమై ఉండేవి. అవి–

- పరిహారకములు (పన్నులు చెల్లించనవసరం లేనివి)
- యాయుధీయములు
- కొన్ని ధాన్య, పశు హిరణ్య రూపంలో పన్నులు చెల్లించేవి
- కొన్ని పన్నులకు బదులు కూలి పనులను చేసేవి

విస్తీర్ణపరంగా గానీ, జనాభా పరంగా గానీ వైవిధ్యం ఉన్నా కనీసం వంద ఇళ్లకు తక్కువ కాకుండా ఐదు వందల ఇళ్లకు ఎక్కువకాకుండా ఉండే గ్రామం ఉత్తమమైన గ్రామం అని కౌటిల్యుడు పేర్కొన్నాడు. గ్రామ పరిపాలన మొత్తం "గ్రామికుని" ఆధీనంలో ఉండేది. ఈ గ్రామికునికి "గ్రామస్వామి" అని "గ్రామాధ్యక్షుడు" అని పేర్లు ఉన్నాయి. ఇతడే గ్రామంలో పెద్ద మరియు రాజ ప్రతినిధి. గ్రామికుడు గ్రామ పరిపాలనకు మరియు కేంద్ర ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవరిస్తాడు. గ్రామికునికి సహకారంగా ప్రతి గ్రామంలో కొంతమంది వృద్ధులు ఉంటారు, వీరిని నేటి పంచాయితీ సభ్యులతో పోల్చవచ్చు. ఈ పంచాయితీ సభ్యులు వివిధ సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో సహాయం చేస్తారు. ప్రతి ఐదు/పది గ్రామాలకు కలిపి ఒక ఉద్యోగి ఉంటాడు. ఇతన్ని "గోపుడు" అని వ్యవహరిస్తారు. ఇతడు గ్రామాలలోని అనేక రకాలైన వ్యవహారాలను చూసుకుంటాడు, మరియు గ్రామికుల యొక్క పనితీరును పర్యవేక్షిస్తాడు. గ్రామంలోని ప్రతి గృహం యొక్క ఆదాయ వివరాలను తెలుసుకోవడం (Incometax Collector), మొత్తం జనాభా లెక్కలను రూపొందించడం (Census), భూములకు సంబంధించిన వివరాలను సర్వే చేసి ఒక నివేదికను తయారు చేయడం (Survey and Settlement), అలాగే గ్రామంలో జరిగే దాన విక్రయాలకు చెందిన పత్రాలను నమోదు చేయడం (Registrar) వంటి ముఖ్యమైన కార్యకలాపాలను ఇతడు నిర్వహిస్తాడు. ప్రతి ప్రాంతంలోని ప్రజలయొక్క ఆర్థిక, సాంఘీక పరిస్థితులను వాస్తవంగా తెలుసుకోవడానికి ప్రత్యేకంగా ఒక అధికారిక శాఖను (Statistical Department) ఏర్పాటు చేశారు.

రాజ్యంలోని మొత్తం గోపులందరూ అందించిన నివేదిక ఆధారంగా, రాజధానిలో ఉండే "అక్షపటలాధ్యక్షుడు" ఆదాయ వ్యయాలకు సంబంధించిన వివరాలను ఒక నివేదిక రూపంలో భద్రపరుస్తాడు. గోపులపై "స్థానికుడు" అనేమండల అధికారి ఉంటాడు. ఈ స్థానికులపై అధికారి సమాహర్త. కేంద్ర స్థాయిలో కలెక్టర్ జనరల్ అని పిలువబడే సమాహర్త గ్రామ వ్యవహారాలను చూసుకుంటాడు.

గ్రామాల మధ్య గ్రామ సముదాయాలకు పాలనా కేంద్రాల ఏర్పాటు ఉండేది. ఈ పాలనా కేంద్రాలకు వివిధ రకాల పేర్లు ఉండేవి. అవి–

800 గ్రామాల మధ్య–స్థానీయం

400 గ్రామాల మధ్య–ద్రోణముఖం

200 గ్రామాల మధ్య–కార్వాటకం

10 గ్రామాల మధ్య–సంగ్రాహం

నగర పరిపాలన:

నగరం యొక్క పరిపాలనా వ్యవహారాలను గురించి కూడా మనం ప్రత్యేకించి చెప్పుకోవాలి. "నగరక" అనే ముఖ్య అధికారి మొత్తం నగరం యొక్క పరిపాలనా వ్యవహారాలను చూసే ముఖ్య అధికారి (Chief Official). ఆనాటి కాలంలో పరిపాలన సౌలభ్యం కొరకు నగరాన్ని నాలుగు భాగాలుగా విభజించారు.

- ఒక్కొక భాగానికి "స్థానికుడు" అధినేతగా ఉండేవాడు.
- స్థానికుడి కింద ప్రతి 20 నుండి 40 కుటుంబాల వ్యవహారాలను చూసుకొనేందుకు "గోపుడు" అనే ఉద్యోగి ఉండేవాడు.
- గ్రామంలోని గోపులు పనిచేస్తున్న విధంగానే నగరంలోని గోపులు పనిచేసేవారు.
- నగర వాసుల క్షేమం కొరకు మరియు ఆరోగ్యపరమైన వ్యవహారాలను చూసుకునేందుకు ప్రస్తుత మున్సిపాలిటీ కార్యక్రమాలను చేయడానికి అధికారి ఉన్న విధంగానే, ఆ కాలంలో "నగరికుడు" చేయించేవాడు.
- నగరంలోని విదేశీ ప్రయాణికుల రాకపోకల విషయంలో వారివలన ఏవైనా ప్రమాదం పొంచి ఉందనే విషయంలో పర్యవేక్షణ – నగరంలోని మార్గాలను, వీధులను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచడం, రాత్రి సమయంలో గస్తీ మొదలైన కార్యకలాపాలన్ని "నగరిక" పర్యవేక్షణలో జరుగుతాయి.
- ప్రస్తుత కాలం మాదిరిగా ఆనాటి కాలంలో, నగర ప్రజలచే ఎన్నుకోబడిన స్థానిక ప్రతినిధుల వ్యవస్థ లేదు. అందువలన నగరికునికి సర్వాధికారాలు ఉండేవి.

సప్తాంగాలు:

ప్రాచీన కాలంనాటి మేధావులు ప్రతి రాజ్యానికి ముఖ్యమైన ఏడు "అంగాలు" లేక "ప్రకృతులు" ఉండాలని ప్రతిపాదించారు. అవి రాజు, అమాత్యుడు, జనపదం, దుర్గం, కోశం, సేన, మిత్రుడు. అయితే ఈ ఏడు అంగాలలో ఏది అత్యంత ముఖ్యం అనే విషయంలో కౌటిల్యునికీ మరియు కౌటిల్యుని పూర్వీకులకు మధ్య విభిన్న అభిప్రాయ భేదాలు ఉన్నాయి. ఈ ఏడు అంగాలని సంక్షిప్తంగా కౌటిల్యుడు రెండుగా పేర్కొన్నాడు, అవి రాజు మరియు రాజ్యం. రాజ్య పరిపాలనలో రాజుకి సహాయపడేవారందరికి అమాత్యులు అని పేరు. ఈ అమాత్యులలో కొందరు పాలనా శాఖలకు అధ్యక్షులు గాను, కొందరు సమాహర్తాది ప్రధాన ఉద్యోగులుగా, కొందరు మంత్రులుగా, కొందరు మంత్రి పరిషత్ సభ్యులుగా విధులను నిర్వర్తిస్తారు. అయితే వీరి ఎంపిక అనేది వారి–వారి సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుంది. అమాత్యులందరిలో మంత్రులు ప్రధానులు, వీరితో చర్చించకుండా రాజు ఏ పని చేసేవాడు కాదు. సాధారణంగా ముగ్గురు లేదా నలుగురు మంత్రులుగా ఉండేవారు.

రాజు కింద రాజ్య కార్యకలాపాలను నిర్వహించే కార్యనిర్వాహక వ్యవస్థ మొత్తం మూడు రకాలుగా ఉండేవి. అవి–

1. రాజు దగ్గర ఉండి మొత్తం రాజ్యంపై అధికారం చెలాయించేవారు(Central Executive)

2. రాష్ట్రాల్లో అధికారం చెలాయించేవారు(Provincial Executive)

3. గ్రామ సముదాయాల మీద మరియు గ్రామం మీద అధికారం చెలాయించేవారు.

ఉద్యోగి బృంద పాలన:

ఆనాటి పరిపాలన వ్యవస్థ ఏకస్వామ్య వ్యవస్థ, అంటే రాజే సర్వాధికారి, విధాన నిర్ణేత మరియు కార్యనిర్వాహకుడు. అయిననూ ఇతరుల సహాయం లేనిదే పరిపాలన వ్యవహారాలు ముందుకు నడవవు. ఒక బండికి ఒకే చక్రం ఉంటే ముందుకు వెళ్ళదు. అనే భావన కౌటిల్యునిది. అందువలన రాజుకు కార్యాలోచనలో, కార్య నిర్వహణలో సహాయకారులు, సలహాదారులు అవసరం అని కౌటిల్యుడు భావించాడు.

పరిపాలన వ్యవహారాలో ముందుగా ''ఆమాత్యుల'' గురించి తెలుసుకుందాం.

1. అమాత్యులు:

ఈ అమాత్యుల ఎంపిక విషయంలో తగు జాగ్రతలు తీసుకునేవారు, ఎందుకంటే వీరు పరిపాలనలో కీలకమైన పాత్రను పోషిస్తారు, వీరి గుణగణాలను మరియు శక్తి సామర్థ్యాలను ముందస్తుగా రహస్య పరీక్షల ద్వారా అంచనా వేసి తీసుకునేవారు. ఈ పరీక్షలు నాలుగు రకాలుగా ఉండేవి.

- ధర్మపూర్వక పరీక్షలో నెగ్గినవారిని న్యాయస్థానాలలో

- లోభ పూర్వక పరీక్షలో నెగ్గినవారిని సమాహర్త కార్యాలయంలో
- కామ పూర్వక పరీక్షలో నెగ్గినవారిని రాజ ప్రాసాదాల లోపల మరియు వెలుపల
- భయ పూర్వక పరీక్షలో నెగ్గినవారిని రాజుకు సన్నిహితంగా ఉండే కార్యాలయాల్లో నియమించేవారు.

రాజ్య పరిపాలనలో మంత్రులకు కీలకమైన పదవీ భాద్యతలు ఉండడంవలన, వీరికి మంచి లక్షణాలు ఉండడం ముఖ్యమని కౌటిల్యుని అభిప్రాయం.కౌటిల్యుని దృష్టిలో మంత్రులకు ఉండవల్సిన లక్షణాలు.

- స్వంత రాష్ట్రంలో జన్మించనివారు
- మంచి వంశంలో జన్మించినవారు
- ప్రాజ్ఞులు
- కళా పోషకులు
- పట్టుదల కలవారు
- కార్య దక్షత కలవారు
- మాటకారితనం ఉన్నవారు
- మొండితనం, చాపల్యం లేని వారు
- కలహాలు పెట్టుకోనివారు
- సద్గుణం, బలం, ఆరోగ్యం కలవారు

2. మంత్రి పరిషత్:

మంత్రులతో పాటు నాటి పాలన వ్యవహారాలు చూసుకునేందుకు మంత్రి పరిషత్ కూడా సహాయంగా ఉండేది. మంత్రి పరిషత్ సభ్యుల సంఖ్య స్థిరంగా ఉండేది కాదు, విధి విధానాల ఆధారంగా సభ్యుల సంఖ్యను నిర్ణయించేవారు. పరిపాలన శాఖ అధ్యక్షులు మరియు అధికారులు సంధర్భాన్ని బట్టి సభ్యులుగా ఉండేవారు. వీరు రాజ్యంలోని అన్నీ ప్రాంతాలలో సంచరించేవారు. రాజ్య పరిపాలన తీరుపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకుని, రాజుకు సమాచారం అందించేవారు.

3. ఉద్యోగుల వర్గీకరణ:

రాజు కింద రాజ్య కార్యకలాపాలను నిర్వహించే కార్యనిర్వాహక వ్యవస్థ మొత్తం నాలుగు రకాలుగా ఉండేవి. అవి–

1. రాజు దగ్గర ఉండి, మొత్తం రాజ్యంపై అధికారం చెలాయించేవారు (Central Executive)

2. రాష్ట్రాల్లో అధికారం చెలాయించేవారు (Provincial Executive)

3. గ్రామ సముదాయాల మీద మరియు గ్రామం మీద అధికారం చెలాయించేవారు

ఇందులో మొదటి వర్గాన్ని ప్రధాన వర్గంగా చెప్పుకోవచ్చు. ఇందులో 18 మంది ఉన్నతాధికారులు ఉంటారు వీరిని 18 తీర్థములు అనికూడా పిలిచేవారు. వారు 1. మంత్రి, 2. పురోహితుడు, 3. సేనాపతి, 4. యువరాజు, 5. దౌవారికుడు, 6. అంతర్వంశికుడు, 7. ప్రశాస్త, 8. సమాహర్త, 9. సన్నిధాత, 10. ప్రదేష్ట, 11. నాయకుడు, 12. పౌర వ్యవహారికుడు, 13. కార్మాంతికుడు, 14. మంత్రి పరిషత్ అధ్యక్షుడు, 15. దండ పాలుడు, 16. దుర్గపాలుడు, 17. అంత:పాలుడు, 18. ఆటవికుడు.

ఈ 18 మంది అధికారుల కింద వివిధ రకాల ఉద్యోగులు విధులను నిర్వహించేవారు. ఇతర ఉద్యోగులలో ముఖ్యమైనవారు శాఖాధ్యక్షులు. మొత్తం 36 పరిపాలనా శాఖలకు 36 మంది అధ్యక్షులు ఉన్నట్లు కౌటిల్యుని అర్థశాస్త్రం తెలుపుతుంది.

4.సమాహర్త:

పైన చెప్పుకున్న 18 మంది అధికారులలో రాజుకు సహకరించే ఉన్నత ఉద్యోగులలో ఒకరు సమాహర్త. ఇతను చాలా ముఖ్యమైన ఉద్యోగి. ఒక విధంగా చెప్పాలంటే ప్రస్తుతం ఉన్న ఆర్థిక మంత్రి వంటి వాడు. రాజ్యానికి రావాల్సిన ఆదాయాన్ని వసూలు చేయడం, వచ్చిన ఆదాయాన్ని ఏవిధంగా పెంచాలో, ఏవిధంగా ఖర్చులను నియంత్రించాలో చూడడం ఇతని ప్రధాన విధులు.

5. ఉద్యోగుల జీత భత్యాలు:

ఉద్యోగులు సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించడానికి, న్యాయంగా ఉండడానికి వారిని బెదిరించడం, శిక్షించడం వంటివి కాకుండా వారితో సన్నిహితంగా ఉండడం వలన వారు విధులు సక్రమంగా నిర్వహిస్తారు అని కౌటిల్యుని అభిప్రాయం. ఉద్యోగుల జీతభత్యాలు తక్కువగా ఉండడం వలన లంచాలు పెరుగుతాయని కౌటిల్యుని అభిప్రాయం. ప్రస్తుత కాలంలో కూడా ఉన్న అభిప్రాయం ఇది. వేతనాల స్థాయిని ఆధారంగా చేసుకుని కౌటిల్యుడు ఉద్యోగులను 14 తరగతులుగా వర్గీకరించాడు. ఉద్యోగులు చేసిన మంచి పనులను గుర్తించి వారిని ప్రోత్సహించడానికి బహుమానాలను ఇవ్వాలని కౌటిల్యుడు సూచించాడు.

6. ఉద్యోగులలో అవినీతి:

ప్రస్తుత కాలంలో ప్రభుత్వ ఉద్యోగులలో నిత్యం మనం చూస్తున్న అవినీతి ఈనాటిది కాదు, ప్రాచీన కాలం నుండి ఉంది. ప్రభుత్వ ఉద్యోగులలో ఉన్న అవినీతిని గురించి కౌటిల్యుడు ఒక వ్యాఖ్యను చేశాడు. "నీటిలో సంచరించే చేపలు ఎప్పుడు నీటిని తాగుతాయో చెప్పటం ఎంత కష్టమో, ప్రజా ధనాన్ని ఉద్యోగులు స్వలాభానికి ఎప్పుడు వాడుకుంటారో చెప్పడం అంతే కష్టం". ఉద్యోగులు ప్రభుత్వ ధనాన్ని 40 రకాలుగా అపహరిస్తారని కౌటిల్యుడు పేర్కొన్నాడు.

విత్త పాలన:

ఏ రాజ్యం అయినా తన అస్థిత్వాన్ని నిలబెట్టుకుని ప్రజాపాలన చేయాలంటే ప్రధానంగా కావాల్సిందే విత్తం. ప్రభుత్వ కార్యకలాపాల పరిధి ముఖ్యంగా ప్రభుత్వ నిధిపై లేదా ఖజానాపై ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వ కోశాగరం నిండుగా ఉంటేనే ప్రజల సంక్షేమం సవ్యంగా సాగుతుంది. ఇందుకోసం, కౌటిల్యుడు ప్రభుత్వంలో విత్త పాలన ఏవిధంగా ఉండాలో వివరించాడు. ప్రస్తుత కాలం వలె నాడు కూడా ప్రభుత్వ ఆదాయం రెండు రకాలు. 1. స్వంత ఆదాయం, 2. పన్నుల రూపంలో వచ్చే ఆదాయం. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న లోహ పరిశ్రమలు, నేత మరియు చేతి పనులు, గనుల పరిశ్రమ, వ్యవసాయం, పశుపాలన, వివిధ వస్తువుల వ్యాపారాల ద్వారా వచ్చే ఆదాయాన్ని "స్వంత ఆదాయం"గా పరిగణిస్తారు. సీతాధ్యక్షుడు, గో అధ్యక్షుడు, కుపాధ్యక్షుడు, వీవీతాధ్యక్షుడు, ఆకారాధ్యక్ష్యుడు ఇలా వివిధ రకాల అధికారులు స్వంత ఆదాయ వనరులకు సంబంధించిన కార్యకలాపాలను నిర్వహిస్తారు. వివిధ వృత్తులను చేసే ప్రజలు ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తారు. ఆనాడు ప్రధాన వృత్తులు కృషి, పశుపాలన, వాణిజ్యం.

కౌటిల్యుడు పన్నుల పరిధిని విస్తృతం చేయడానికి కృషి చేశాడు. ప్రతి ఒక్క వ్యక్తి ప్రభుత్వ ఖజానాకి తనవంతు పన్నులను చెల్లించాలని సూచించాడు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని ఏడు రకాలుగా వర్గీకరించాడు. అవి దుర్గం, రాష్ట్రం, గనులు, సేతువులు, వనాలు, పశువుల మందలు, రహదారులు. ఈ ఆదాయానికి ఆయముఖం పేరుతో మరొక ఏడు రకాల వర్గీకరణ చేశాడు. అవి–

i. మూల్యం (Capital)

ii. భాగం (Share)

iii. వ్యాజి (Premium)

iv. పరిగ (Monopoly tax)

v. క్లుప్తం (Fixed Amount)

vi. రూపికం (Premium or coins)

vii. అత్యయం (Fine).

పన్నుల చెల్లింపులు నగదు, బంగారం, పశువులు, ధాన్యాలు, ముడి సరుకులు మరియు వ్యక్తిగత సేవలు వంటి మొదలైన రూపాలలో ఉండేవి. అన్ని రకాల ఆదాయాలపై మరియు వృత్తులపై పన్నులు విధించేవారు. కౌటిల్యుడు పన్నులు చెల్లించని వారిని కూడా పరిగణనలోకి తీసుకుని, పన్నులకు బదులు వారిచే రాజ్యానికి కావల్సినసేవలను చేయించుకునేవాడు. రాజుకు వచ్చే ఆదాయంలో ఎక్కువభాగం, వస్తు రూపంలో ఉండేది. వస్తువులను నిల్వచేయడానికి ఒక ప్రత్యేకమైన కోశాగారం ఉండేది. కౌటిల్యుని అభిప్రాయంలో ఒక రాజ్యానికి సైన్యం కంటే కోశమే ముఖ్యం. కౌటిల్యుడు ఎప్పడికప్పుడు రాజ్య ఆర్థిక పరిస్థితిని అంచనా వేసేవాడు.

న్యాయ పాలన:

న్యాయ పరిపాలనకు సంబంధించి, కౌటిల్యుడు న్యాయానికి చెందిన ముఖ్యమైన సూత్రాలను ఆధారంగా తీసుకున్నాడు. అవి ధర్మ (Sacred law), వ్యవహార (Evidence), చరిత్ర (History) మరియు రాజ శాసనాలు. న్యాయ నిర్ణేతలను "ధర్మస్తులు" అని వ్యవహరించేవారు. వీరు ప్రస్తుత కాలంలో ఉన్న న్యాయమూర్తులతో సమానం. అమాత్యుల పదవికి అర్హులైన ముగ్గురిని ధర్మస్థులుగా నియమిస్తారు. వీరు జనపద సరిహద్దులలోనూ, సంగ్రహనాలలోనూ, ద్రోనముఖాలలోనూ, స్థానీయులలోనూ పౌరుల మధ్య తలెత్తే వివాదాలను విచారించి తీర్పు చెప్పేవారు. పది గ్రామాలకు కలిపి ఒక న్యాయస్థానం ఉండేది. న్యాయాన్ని ప్రజలకు దగ్గరగా చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ విధంగా ఏర్పాటు చేశారు. "ధర్మస్తేయ", "కంటకశోధ" అనే రెండు రకాల న్యాయస్థానాలు ఉండేవి. అప్పీళ్లను వినే అధికారం రాజుకు మాత్రమే ఉండేది.

గూఢాచార వ్యవస్థ:

ప్రస్తుతం ఆధునిక ప్రభుత్వాల వ్యవస్థలో, గూఢాచార వ్యవస్థ అనేది ఒక కీలకమైన విభాగం. అదే విధంగా ఆనాటి రాజ్య వ్యవస్థలో కూడా ఒక పటిష్ఠమైన గూఢాచార వ్యవస్థ ఉండేది. ప్రభుత్వ ఉద్యోగులపైనా, పౌరులపైనా మరియు వారి కార్యకలాపాలపై నిఘా ఉంచడంతో పాటు, దేశ వ్యతిరేఖ మరియు విద్రోహ కార్యాకలాపాలను ఎప్పటికప్పుడూ ప్రభుత్వానికి సమాచారాన్ని చేరవేయడం గూఢాచార శాఖ విధి. రాజ్య నిర్వహణలో ఒక ముఖ్యమైన విభాగంగా గూఢాచార వ్యవస్థను కౌటిల్యుడు గుర్తించాడు. కౌటిల్యుడు పేర్కొన్న గూఢాచార

వ్యవస్థ అత్యంత ప్రతిష్ఠాత్మకమైనది మరియు ధృడమైనది. ఈ వ్యవస్థ రాజ్య స్థిరత్వానికి ఉపయోగపడేది. ఈ గూఢాచారులందరినీ రాజే స్వయంగా నియమించేవాడు. ఎటువంటి కుల, మత, లింగ, ప్రాంతీయ భేదాలు లేకుండా సమర్థులైన వారినే గూఢాచారులుగా నియమించుకునేవారు. కౌటిల్యుడు తన గ్రంథంలో 9 రకాల గూఢాచారుల గురించి వివరించాడు.

1.7.2 మొఘల్ పరిపాలన

భారతదేశంలో మౌర్యుల, గుప్తుల సామ్రాజ్యాల పాలన అంతమైన తర్వాత పటిష్ఠమైన మరియు సమర్ధవంతమైన పరిపాలనను కొనసాగించడానికి వివిధ రాజవంశాలు అనేక ప్రయత్నాలు చేశాయి. ఈ ప్రయత్నంలో భాగంగా కొన్ని రాజవంశాల స్థానికంగా కొంతమేరకు ప్రభావంతమైన పరిపాలనను అందిచారు. క్రీ.శ. 1526లో జరిగిన పానిపట్టు యుద్ధంలో బాబర్ విజయవంతం కావడంతో భారతదేశంలో మొఘల్ సామ్రాజ్యస్థాపనకు పునాదులు ఏర్పాడ్డాయి. మొఘలాయిలు క్రీ.శ. 1526 నుండి 1707 వరకు భారత ఉపఖండాన్ని పరిపాలించారు. మొఘల్ సామ్రాజ్య మధ్య కాలంలో షేర్‌షా పరిపాలన కొద్దికాలం కొనసాగింది. ఒక విధంగా చెప్పాలంటే యోధుడిగా కన్నా పాలకుడిగా షేర్‌షా అత్యంత సమర్ధవంతుడని చెప్పాలి. అతను 5 సంవత్సరాలు మాత్రమే పరిపాలన చేసినప్పటికీ, అతని పరిపాలన ప్రభావం తర్వాత వచ్చిన మొఘల్ పాలకుల మీద పడింది. ఈ కొద్దికాలంలోనే షేర్‌షా ఒక ఆదర్శప్రాయమైన, మార్గదర్శకమైన పరిపాలనా వ్యవస్థను నెలకొల్పాడు. “ఈ పఠాను చూపిన వివేకం, ఏ ప్రభుత్వం-చివరకు బ్రిటీష్ ప్రభుత్వం కూడా ప్రదర్శించలేదు” అని ఒక పాశ్చాత్య చరిత్రకారుడు అన్నాడు.

భూమి శిస్తు వసూళ్ళు, రైతుల హక్కులు, కబూలియత్‌లు, పట్వాలు మొదలైనటువంటి వాటిని కలకాలం ప్రామాణికంగా ఉండేలా ఏర్పాటు చేశాడు. పన్నులను విధించడంలో మరియు వసూలు చేయడంలో ఎటువంటి అక్రమాలకు అవకాశం లేకుండా పటిష్ఠవంతంగా నిర్వహించాడు. దేశ రక్షణకుగాను రహదారులను విస్తరించడం జరిగింది. అతను రహదారుల వెంట హిందూ, ముస్లిం బాటసారులకు సూమ్‌లను నిర్మించాడు. “బంగారు కాసుల సంచి పక్కన పెట్టుకుని నిర్జనస్థలంలో పడుకున్న వాడికి సైతం” ఎటువంటి దొంగల భయం లేకుండా పటిష్ఠవంతమైన రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశాడు. షేర్‌షా పరిపాలనలో అందరికీ ఒకే రకమైన న్యాయం, చట్టానికి అతీతులు కాదు. అక్బరు సాధించిన అనన్య పరిపాలనకు షేర్‌షా పునాది వేశాడని చెప్పవచ్చును.

షేర్‌షా అంత త్వరగా మరణించక పోయినట్లయితే, భారతదేశ చరిత్రలో మొఘల్ యుగమంటూ ఉండేది కాదేమో అని ఒక ప్రముఖ చరిత్రకారుడు అన్నాడు.

మొఘలుల పరిపాలన కాలంలో రాజు దైవాంశ సంభూతడని, దేవుని యొక్క ప్రతినిధి అని మొఘల్ రాజులు భావించేవారు. మొఘల్ పరిపాలన యంత్రాంగం పూర్తిగా రాజు ఆధీనంలో ఉండేది. రాజు అధికారానికి కేంద్ర బిందువు వంటివాడు. రాజ్య వ్యవస్థకు ఇతను చిహ్నం. రాజు తన సమయంలో అధిక భాగాన్ని ప్రజా సంక్షేమానికి కేటాయించి, దయార్ద్ర హృదయం కలిగిన నియంతగా వ్యవహరించేవాడు. ప్రజలు అన్ని విషయాలకు రాజుపై ఆధారపడేవారు.

రాజకీయ విషయాలలో మరియు ప్రభుత్వ పరిపాలన విషయాలలో, మొఘల్ పాలకులు పాత సంప్రదాయలనే కొనసాగించేవారు. అయితే మౌర్యుల పరిపాలన విధానంతో పోలిస్తే మొఘల్ పరిపాలనలో కేంద్రీకరణ పాలనా వ్యవస్థ అధికంగా ఉంది. మొఘల్ సామ్రాజ్య పాలనా వ్యవస్థ విధానాన్ని మూడు భాగాలుగా విభజించవచ్చును. అవి కేంద్ర, ప్రాంత మరియు స్థానిక పాలనలు. కేంద్రస్థాయిలో పాలనను చక్రవర్తి మరియు మంత్రిమండలి నిర్వహించేవారు.

ఇది వరకే చెప్పుకున్నట్లుగా, షేర్‌షా యొక్క కేంద్ర పరిపాలనా వ్యవస్థనే మొఘలులు కొనసాగించారు. అయితే షేర్‌షా యొక్క మంత్రి మండలి వ్యవస్థ గురించి సరైన అధారాలు అభించలేదు. షేర్‌షా మంత్రి మండలి అనేది ఉన్నట్లు లేదు. దానికి బదులుగా చక్రవర్తి ఆజ్ఞలను అమలు చేయడానికి అనేక కార్యదర్శులుండేవారు. షేర్‌షా సచివాలయంలో ఉన్న శాఖలు ఈ విధంగా ఉన్నాయి.

1. దివాన్-ఇ-వజిరత్: దీనికి ఆర్థిక కార్యదర్శిగా వ్యవహరించే వజీర్ అధిపతి, రెవెన్యూ సంబంధిత వ్యవహారాలు, వార్షిక లెక్కలు, తనిఖీ వంటి విధులను నిర్వర్తించేవాడు.
2. దివాని-ఇ-ఆర్జ్: దీనికి అధిపతి అరిజ్-ఇ-ముమాలిక్, ఇతడు సైనిక వ్యవహారాల కార్యదర్శి, సైనిక విధాన నిబంధనలను అమలు చేయడం, సైనిక నియామక నిబంధనలు రూపొందించడం, సైన్యానికి కావల్సిన ఏర్పాట్లు, వారి జీతాలు మొదలైన వ్యవహారాలు చూస్తాడు.
3. దివాని-ఇ-ఇన్షా: ప్రభుత్వ రాజ పత్రాలు, రాజ శాసనాలు సరియైన ముద్రణ, ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలు మొదలైన వాటిని చూసే

అధికారి.

4. దివాన్-ఇ-రిసాలత్: మత వ్యవహారాలు, పండితులకు సన్యాసులకు వేతనాలు ఇవ్వడం వంటి కార్యకలపాలు ముఖ్య విషయాలను చక్రవర్తికి నివేదిస్తాడు. అతని కింద అనేక మంది పట్టణాలలో, సత్రములలో నియమించబడిన గుఢాచారులు ఉంటారు.

షేర్‌షా తన రాజ్య పరిపాలనా విషయాలలో తీరిక లేకుండా ఉండేవాడు. స్వయంగా ప్రతి ఒక్క శాఖ పనితీరును పరిశీలించేవాడు. అంతకముందు ఉన్న రెవెన్యూ విధానానికి మూలం అని చరిత్రకారులు ప్రస్తావించారు. అయితే అక్బర్ రెవెన్యూ విధానం షేర్‌షా రెవెన్యూ విధానం కన్నా, అన్ని విధాల శాస్త్రీయ మరియు హేతుబద్ధతతో కూడినది.

రాజ్యం యొక్క స్థిరత్వం కోసం, సామరస్యం సాధించేందుకు కేవలం రాజకీయ ఐక్యత మాత్రమే చాలదని మత, సాంఘీక సమైక్యత సాధించడం అవసరమనే విషయాన్ని అక్బర్ చక్రవర్తి గ్రహించాడు. రాజ్యం, పాలనలో ఐక్యతను సాధించేందుకు అక్బర్ భారతదేశంలో సమర్థవంతమైన పరిపాలనా వ్యవస్థను ప్రవేశపెట్టాడు.

మొఘలుల కేంద్ర ప్రభుత్వం

మొఘలుల కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో అక్బర్ ప్రత్యేకమైన శ్రద్ధను చూపించాడు. ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో బలహీనపడిన ప్రభుత్వమును తిరిగి పునరుద్ధరించడంలో కీలక పాత్రను పోషించాడు. అక్బరు తన రాజ్య వ్యవస్థలో ఉన్న వివిధ శాఖల పనితీరును మెరుగు పరిచెందుకు కఠినమైన విధి విధానాలను రూపొందించాడు.

అక్బర్ తన పరిపాలనా కాలంలో, రెండంచెల విధానాన్ని అనుసరించి కేంద్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని శక్తివంతంగా, ప్రభావవంతంగా రూపొందించాడు. వివిధ శాఖల మధ్య అధికారాలను విభజించి, ఎప్పటికప్పుడు నియంత్రణ చేసేవాడు. రాజ్య పరిపాలనా బాధ్యతలను నలుగురు మంత్రులు నిర్వహించేవారు. వారు, దివాన్-ఇ-కుల్, మీర్‌బక్షి, సాదనం, మీర్‌సమన్. అక్బర్ కాలంలో ప్రత్యేకమైన న్యాయశాఖ ఉండేది. ముఫ్తీ మరియు ఇతర న్యాయశాఖ అధికారుల నియామకాన్ని ఖాజీ అనే అధికారి పర్యవేక్షించేవాడు.

- దివాన్-రాజ్య ఆదాయ వ్యయాలను పర్యవేక్షిస్తాడు
- దివాన్ ఉన్నతమైన హోదాను కలిగి ఉండేవాడు
- మీర్‌బక్షి-సైనిక నిర్వహణ, పరిపాలనా, రక్షణమంత్రి
- మీర్‌సమన్-ఇతను రాజ్య అవసరాలకు, రాజ్యగృహ అవసరాకలు సంబంధించిన పౌర సరఫరాల వ్యవస్థ అధికారి.

రాష్ట్రాల పరిపాలన: అక్బర్ సామ్రాజ్యాన్ని 12 సుభాలుగా విభజించాడు. ఔరంగజేబు కాలం నాటికి వీటి సంఖ్య 20కి పెరిగింది. వీరి పాలనా కాలంలో సుభాలు సర్కారులుగాను, సర్కారులను ఫరగణాలుగాను, ఫరగణాలను గ్రామాలుగాను విభజించబడెను. సుభాలలో పరిపాలనా యంత్రాంగం కేంద్ర ప్రభుత్వానికి అద్దం వంటిది. సుభాలకు పలనాధిపతి సుభేదార్. ఇతను చక్రవర్తికి రాజ ప్రతినిధి వంటివాడు. సుభాకు సంపూర్ణంగా బాధ్యత వహించేవాడు, శాంతి భద్రత, రక్షణ, ఆర్థిక పరిస్థితులను పర్యవేక్షించేవాడు.

ప్రాంతీయ పాలనా నిర్వహణలో రెండవ అధికారి 'దివాన్', ఇతని విధులు పన్నులను వసూలు చేయడం, భూవివాదాలను పరిష్కరించడం మరియు వ్యవసాయ ఉత్పత్తులను అభివృద్ధి పరచడం. మొఘల్ పాలనా వ్యవస్థలో ప్రాంతీయ దివాన్ అధికారి విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉండేవాడు. ప్రాంతీయ పాలనా స్థాయిలో "సదర్", "క్వాడీ" అనే ఇద్దరు ముఖ్యమైన అధికారులు ఉండేవారు, రాజ్యం యొక్క మతపరమైన వ్యవహారాలను "సదర్" పర్యవేక్షించగా, న్యాయవాఖ విషయాలను "ఖ్వాడీ", చూసేవాడు.

రాష్ట్రాలలో సమర్థవంతమైన పాలన కొరకు, స్థానిక పాలనలో భాగంగా ఉన్న సర్కారులకు కార్యనిర్వహణాధికారిగా ఫౌజ్‌దారును నియమించేవారు. రెవెన్యూ వ్యవహారాలను "అమర్ గుజార్" అనే అధికారి చూసేవాడు. అమర్ గుజార్ సాధ్యమైనంత భూమిని సాగులోకి తెచ్చేందుకు ప్రయత్నించేవాడు. నాణ్యమైన పంటను పండించడానికి రైతులకు రుణాలను మంజూరు చేసి, తిరిగి వాయిదాలలో వసూలు చేసేవాడు. నేరుగా రైతులతో సంబంధం పెట్టుకొని ఇతర అధికారుల ప్రమేయం లేకుండా చూసేవాడు, ఖాల్సా భూముల భూమి-శిస్తును వసూలు చేసి ఖజానాకు చేరవేసేవాడు. మొఘలుల పరిపాలన కాలంలో అమర్ గుజార్ అత్యంత కీలకమైన అధికారి.

రెవెన్యూ పాలన: మొఘలుల పాలనలో రెవెన్యూ పాలన వజీర్ అధీనంలో ఉండేది. రాజ్యానికి భూమి శిస్తు ప్రధాన ఆదాయ మార్గంగా ఉండేది. ఉత్పత్తి ఆధారంగా భూమిని నాలుగు రకాలుగా వర్గీకరించారు.

1) వార్షిక ప్రాతిపదికన వ్యవసాయం చేసే భూమి.

2) ఉత్పత్తి సామర్థ్యాన్ని తిరిగి పొందడం కొరకు పంటలు ఏమి

వేయకుండా ఉంచిన భూమి.

3) మూడు లేక నాలుగు సంవత్సరాల నుండి సాగుచేయని భూమి.

4) ఏడు లేక అంతకన్నా ఎక్కువ సంవత్సరాల నుండి సాగుచేయని భూమి.

వాస్తవ ఉత్పత్తిలో 1/3 వంతు ఉత్పత్తిని రాజ్యం యొక్క వాటాగా నిర్ణయించేవారు. ఈ రెవెన్యూ విధానం రైతుదారి పద్ధతి ఆధారంగా ఉండేది. రెవెన్యూ వసూలుచేసే యంత్రాంగం, విస్తృతంగా మరియు క్రమానుగత శ్రేణి నిర్మాణంలో ఉండేది. ఉద్యోగి స్వామ్యంతో పాటుగా, ఎక్కువ మంది మధ్యవర్తులు కూడా రెవెన్యూ వసూలులో ముఖ్య పాత్రను పోషించేవారు.

మున్సబ్‌దారి వ్యవస్థ: మొఘలుల పాలనలోని ఉద్యోగస్వామ్య వ్యవస్థలో "మున్సబ్‌దారులు" ఉన్నతస్థాయికి చెందిన అధికారులు. మొఘలుల పాలనలో ఒకస్థాయిని, సాంఘిక హోదాని, అధికారుల హోదాలో గొప్పతనాన్ని మున్సబ్‌దారీ విధానం సూచించేది. ఈ వ్యవస్థలో 33 స్థాయిలు ఉండేవి. వారి యొక్క స్థాయిని బట్టి వారి జీతం, హోదా నిర్ధారించబడేది. రాజ్యం యొక్క సేవ కొరకు మున్సబ్‌దారులు అశ్వదళాలను, గజదళాలను పోషించేవారు.

మున్సబ్‌దారీ విధానం చాల విస్తృతమైనది. దీనిలో రాజవంశీయులు, ఉన్నత సైనిక వర్గములు ఉన్నతోద్యోగులు, ఉన్నత సైనిక వర్గములో అంతర్భాగంగా ఉండేవి. మొఘలు మున్సబ్‌దారీ విధానంలో మున్సబ్‌దారులందరూ చక్రవర్తితో నేరుగా సంబంధాలను కలిగి ఉండేవారు.

చక్రవర్తి ప్రధాన ప్రభుత్వ అధికార శక్తిగా కేంద్రీకృత పాలనా పోకడలకు, మొగలులు రాజ్యస్థిరత్వానికి నాంది పలికింది. గ్రామాల స్వేచ్ఛను కొంత వరకు పరిరక్షించడం జరిగింది. మొఘలుల కాలంలో ఉన్న అధిక సమగ్రత కలిగిన రెవిన్యూ పాలన నిర్మాణ లక్షణాలు ఒక చారిత్రక లక్షణంగా భారతదేశ పరిపాలనలో నేటికి కొనసాగుతున్నది.

1.7.3. బ్రిటీష్ పరిపాలన

భారత ఉపఖండంలో బ్రిటీష్ పరిపాలన స్థూలంగా 1858 నుండి 1947 వరకు కొనసాగింది. ఈ బ్రిటీష్ పాలిత ప్రాంతాలలో బ్రిటీషర్లు నేరుగా పరిపాలించే ప్రాంతాలతో పాటుగా, వేర్వేరు చక్రవర్తులు పరిపాలించే సంస్థానాలు కూడా ఉన్నాయి. 1857 నాటికి కంపెనీ పరిపాలన విధానం మీద వ్యతిరేఖ ఆందోళనలు తీవ్రరూపం దాల్చి సిపాయుల తిరుగుబాటుకు కారణం అవ్వడంతో, పరిణామ క్రమంలో 1858లో బ్రిటన్ ప్రభుత్వం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసి బ్రిటీస్ ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనను అంతం చేసి, నేరుగా బ్రిటన్ ప్రభుత్వ పాలనను బ్రిటన్‌రాణి పేరుతో కొనసాగించడం ప్రారంభమైంది. భారతదేశంలో మొత్తం వ్యాపించిన కేంద్రీకృత పాలనా నిర్మాణాన్ని ఈస్ట్ ఇండియా కంపెనీ కలిగి ఉండేది. క్లుప్తంగా చెప్పాలంటే విస్తృతమైన పాలనా యంత్రాంగాన్ని కంపెనీ భారతదేశంలో రూపొందించింది.

ద్వంద్వపాలన:

1765లో బక్సార్ యుద్ధం అనంతరం ఆంగ్లేయులకు మొఘల్ చక్రవర్తి షా అలం లొంగిపోయాడు. ఈ విజయంతో బెంగాల్ శాశ్వతంగా ఆంగ్లేయుల వశమైంది. అలహాబాద్ సంధి ప్రకారం పన్నులు వసూలు చేసుకునే అధికారం, దివానీ అధికారాలను కంపెనీకి ఇచ్చారు. పరిపాలనా బాధ్యతలను నవాబుకి ఇచ్చారు. ఈ విధానాన్ని ద్వంద్వ పాలనా విధానం అంటారు.

ద్వంద్వ పాలనకు పూర్వం బెంగాల్ మొఘల్ సామ్రాజ్యంలో, కేంద్ర ప్రభుత్వం సుబేదార్, దివాన్ అనే ఇద్దరు ఉద్యోగులను రాష్ట్ర పాలనాధికారులుగా నియమిస్తుంది. వీరిద్దరూ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యక్షంగా బాధ్యత వహిస్తారు. ద్వంద్వ పాలనలో కంపెనీ, నవాబు ఇద్దరు భాగస్వామ్యులైనప్పటికీ వాస్తవిక ఆచరణలో మాత్రం కంపెనీకే ఎక్కువ అధికారం ఉంటుంది. ఈ పాలన విధానం వలన కంపెనీకి అనేక లాభాలు కలిగాయి. పరిపాలనపై మరియు ఆర్థిక వనరులపై పూర్తి నియంత్రణ ఏర్పడినది.

బెంగాల్ పాలనను ప్రత్యక్షంగా నిర్వహించడానికి కంపెనీకి సురక్షితులైన మరియు సమర్థవంతమైన ఉద్యోగి బృందము లేదు. బెంగాల్ పాలన క్రమక్రమంగా అస్తవ్యస్తంగా మారింది. పరిపాలనను చక్కబరిచే అధికారులు గాని, శక్తి సామర్థ్యాలుగాని నవాబుకు లేవు. కంపెనీ బాధ్యతారహితమైన అధికారాన్ని చలాయించడం వలన బెంగాల్ పాలన కుంటుపడింది.

ప్రభుత్వ విద్యావిధానం:

ఆంగ్లేయుల తొలి రోజులలో ఆంగ్ల విద్యపట్ల విముఖత ప్రదర్శించినా, తదుపరి రాజ్యవిస్తరణ, ఇతర అవసరాల దృష్ట్యా ఆంగ్ల విద్యావ్యాప్తికి కృషిచేవారు.

కంపెనీ పాలనలో క్రిందిస్థాయి ఉద్యోగాలను భర్తీ చేయడానికి భారతీయులకు ఆంగ్ల భాష పరిజ్ఞానం అవసరం అని గుర్తించి, ఆంగ్ల విద్యాసంస్థలు స్థాపించి తమ పరిపాలనా అవసరాలను తీర్చుకున్నారు. ఆంగ్ల విద్యావ్యాప్తిలో 1813 చార్టర్ చట్టం ప్రకారం, ప్రతి ఏడాది లక్ష రూపాయలను కేటాయించారు. క్రీ.శ. 1835లో ప్రభుత్వం ఆంగ్ల

భాషను రాజభాషగా ప్రకటించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ నిధులు ఆంగ్ల విద్యా విధానానికి వినియోగించాలని ఆదేశించింది. పాలన, న్యాయ శాఖలలో ఆంగ్లభాషను వాడుకలోకి తీసుకువచ్చారు.

బ్రిటీష్ పాలన ముఖ్య లక్షణాలు:

కేంద్రీకృత పాలన:

బ్రిటీష్ వారు రూపొందించిన 1773 రెగ్యులేటరీ చట్టంలో, కేంద్రీకృత పాలన లక్షణాన్ని మొదటిసారిగా గమనించవచ్చు. ఈ చట్టం రాచరిక సంస్థానాలను, గవర్నర్ ఇన్ కౌన్సిల్ పాలనా నియంత్రణ కిందికి తీసుకుని రావడం జరిగింది.

పిట్స్ ఇండియా చట్టం 1784 కేంద్రీకరణ వ్యవస్థను బలపర్చింది. ఈ చట్టం బోర్డ్ ఆఫ్ కంట్రోల్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసి, భారతదేశానికి సంబంధించిన అన్ని విషయాలను ఈ బోర్డు ముందు ఉంచడం జరిగింది. 1813 చట్టం ప్రకారం కంపెనీ పాలనను మరొక 20 సం॥లు పొడిగించారు. స్థానిక సంస్థలకు పన్నులు విధించడానికి అధికారాలను కల్పించారు.

సెక్రటరీ ఆఫ్ స్టేట్: 1857లో మొదటి స్వాతంత్ర్య ఉద్యమం పూర్తైన తర్వాత, భారత ప్రభుత్వ చట్టం 1858 ప్రకారం, ఈస్ట్ ఇండియా కంపెనీ నుండి బ్రిటీష్ ప్రభుత్వం అధికారాన్ని హస్తగతం చేసుకుంది. గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా హోదాను వైస్రాయ్ ఆఫ్ ఇండియాగా మార్చారు. ఈ చట్టం ప్రకారం "బోర్డు ఆఫ్ డైరెక్టర్స్" మరియు "బోర్డు ఆఫ్ కంట్రోల్" అనే సంస్థలను రద్దు చేసి "సెక్రటరీ ఆఫ్ స్టేట్" అనే నూతన సంస్థను ఏర్పాటు చేశారు.

సమన్యాయ పాలన: బ్రిటీష్ పరిపాలన యొక్క మరొక లక్షణం సమన్యాయ పాలనను ప్రవేశపెట్టడం.

విస్తృత రాజ్య నిర్మాణం: భారతదేశాన్ని విస్తృతమైన పాలన నిర్మాణంతో పటిష్టమైన సంబంధాలు కలిగిన ఉద్యోగి స్వామ్యవ్యవస్థ సహాయంతో ప్రభుత్వం పాలించింది. పట్టణాలు, మున్సిపాలిటీలు ఈ డివిజన్‌లో భాగంగా ఉంటాయి. స్వాతంత్రం వచ్చిన తరువాత భారత ప్రభుత్వం కూడా అదే పద్ధతిని వారసత్వంగా స్వీకరించి కొనసాగిస్తుంది.

పాలనా యూనిట్‌గా జిల్లా: బ్రిటీష్ వారు పరిపాలనలో జిల్లాను పాలన యొక్క ముఖ్య యూనిట్‌గా రూపొందించడం జరిగింది. ఈ పద్ధతి యొక్క ముఖ్య ఉద్దేశ్యం, ప్రభుత్వాన్ని ప్రజలకు దగ్గర చేసి, శాంతిని పరిరక్షించడంతో పాటుగా రెవిన్యూ వసూళ్ళను సమర్థవంతంగా నిర్వహించి, న్యాయాన్ని సక్రమంగా ప్రజలకు అందించడం.

సాధారణ పరిపాలన: భారతదేశంలో సివిల్ సర్వీసు ఉద్యోగాలను ప్రారంభించడానికి ముందు అనేక ప్రయత్నాలు జరిగినప్పటికీ, కారన్‌వాలిస్ ప్రయత్నం వలన సివిల్ సర్వీస్ వ్యవస్థ ప్రారంభమైంది.

పాలనలో సామర్థ్యాన్ని సాధించే ఉద్దేశ్యంతో భారతదేశ సివిల్ సర్వీస్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సర్వీసును శిక్షణ పొందిన వృత్తి పరమైన సివిల్ సర్వీస్‌గా భావించడం జరిగింది.

న్యాయపాలన: ప్రథమ దశల్లో న్యాయ స్థానాలలో భారతదేశ న్యాయ సూత్రాల ప్రకారం విచారణ జరిపిన, 1774 నుంచి బ్రిటీష్ న్యాయ శాస్త్రం ప్రకారం విచారణలను ప్రారంభించారు. 1883లో భారతదేశంలో లా-కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ భారతీయ న్యాయ శాస్త్రాలను, కోర్టు పద్ధతులను క్రోడీకరించింది.

1909 మింటో మార్లే సంస్కరణల ప్రకారం కేంద్ర, రాష్ట్ర శాసన మండళ్ళతో సభ్యుల సంఖ్యను పెంచారు.

1909 చట్టం ఎన్నికల వ్యవస్థను ప్రవేశపెట్టింది. మహమ్మదీయుల కోసం ప్రత్యేకమైన నియోజక వర్గాలను ఏర్పాటు చేశారు.

భారత కౌన్సిల్ చట్టం 1919 ప్రకారం కేంద్ర, రాష్ట్ర అధికారాలను వేరు చేశారు. ఈ చట్టం ప్రకారం రాష్ట్రస్థాయిలో ద్వంద్వపాలనను ప్రవేశపెట్టారు. 1919 చట్టం ప్రకారం దేశంలో మొదటిసారిగా కేంద్రస్థాయిలో ద్విసభా పద్ధతిని ప్రవేశపెట్టారు. బ్రిటీష్ ప్రభుత్వం భారత పరిపాలన కోసం ప్రవేశపెట్టిన చట్టాలన్నింటిలో సమగ్రమైంది 1935 భారత ప్రభుత్వ చట్టం. 1935 చట్టం ప్రకారం కేంద్ర రాష్ట్రాల మధ్య మూడు జాబితాలుగా అధికారాలను విభజించారు. కేంద్రంలో ద్వంద్వ ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టి, కేంద్ర రాష్ట్రస్థాయిలో ద్విసభా పద్ధతిని ప్రవేశపెట్టారు.